13.9.57
101215

"ఏస్టా"
పడిశెము, జలుబు ఇన్‌ఫ్లూయెంజా తల లేక దవడలో అధికనొప్పి ఉన్నయడల, "ఏస్టా" వాడిన రామ బాణమువలె పనిచేయును
ప్రతి ప్యాకెట్టు రెండణాలతో ప్రతి దుకాణములో లభించును.

సంపుటము 11 సంచిక 225 Reg. No. B 545/1925

గోలకొండపత్రిక

హైదరాబాదు శుక్రవారము 13—9—1957 సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం.ఎ. 4 పేజీలు 7 నయాపైసలు

మరిద్దరు థాయిలాండ్ మంత్రుల రాజీనామా

బాంకాంక్, సెప్టెం 12: నేడు పరిశ్రమల మంత్రి మేజర్ జనరల్ ప్రామన్ అడిరెస్కున్, ఆరోగ్యమంత్రి మార్షల్ ఫూయస్ రోనవాక్ కూడా రాజీనామా యివ్వడంతో ప్రధాని సోసోగ్రాం మంత్రివర్గంనుండి యిప్పటికి 9 మంది తప్పుకొన్నారు. రక్షణ మంత్రి సరిత్ తన్‌రట్ మూడు వారాల క్రిందట రాజీనామా యివ్వడంతో థాయిలాండ్ ప్రభుత్వంలో క్లిష్టత ఏర్పడింది. కాళీ అయిన స్థానాలను భర్తీచేసే విషయమై తానింకా ఏమీ నిర్ణయించ లేదని మంత్రివర్గ అత్యవసర సమావేశానంతరం సోసోగ్రాం విలేఖరులకు చెప్పారు. ప్రభుత్వం రాజీనామా యిస్తుందా అని ప్రశ్నించగా పాలక పక్షమైన సెరిమన్న కళిలు పార్టీ ఆ విషయాన్ని నిర్ణయించాలన్నారు.

కశ్మీర్‌ను ఎదుర్కొంటున్న ప్రమాదాలదృష్ట్యా ఐక్యంగా ఉండాలి

నిరాశలో అయినా మనలోమనం కలహించుకోరాదని ప్రజలకు ప్రధాని నెహ్రూ విజ్ఞప్తి

కాశ్మీర్‌లో పరిస్థితులు సహజ స్థితిలోలేవు: రెండుసైన్యాలు ఒకదానికి అభిముఖంగా ఒకటి ఉన్నవి

విదేశీ ప్రమాదంకంటె అంతర్గత కలహాలే దేశాన్ని ఎక్కువ బలహీన పరుస్తాయి

శ్రీనగర్, సెప్టెం 12

రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న ప్రమాదాల దృష్ట్యా జమ్ము కాశ్మీర్ ప్రజలు ఐక్యంగా ఉండాలని ప్రధాని నెహ్రూ నేటి సాయంత్రం యిక్కడ పౌరసభలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు. "ఈ రాష్ట్రంలో పరిస్థితులు సహజస్థితిలోలేవు. గత పదేండ్లుగా రెండు సైన్యాలు ఒకదానికి అభిముఖంగా ఒకటి ఉన్నవి. ప్రత్యేక మార్గాన్ని అనుసరించడం తెలివి తక్కువ" అని శ్రీ నెహ్రూ అన్నారు.

కాశ్మీర్‌లో ప్రస్తుతంగల పరిస్థితుల దృష్ట్యా దేశ ప్రయోజనాలకై వ్యక్తిగత అభిప్రాయాల్ని మూలకు పెట్టి అందరికిపని చేయాలని ఆయన అన్నారు. నిరాశ చెంది అయినా ఈ దశలో మనలో మనం పోరాడుకోవడం తెలివి తక్కువని శ్రీ నెహ్రూ అన్నారు.

మన ముఖ్యాదర్శంపట్ల తనబాధ్యత ఏమిటో ప్రతివ్యక్తీ గుర్తించినప్పుడు ఈ రాష్ట్రం మిగిలిన దేశంతో బాటు పురోగమించగలదనడంలో సందేహం లేదని నెహ్రూ అన్నారు.

తానునాలుగేండ్లక్రితం కాశ్మీర్‌లో పర్యటించిన నాటికీ యిప్పటికీ చాలా మార్పులు జరిగినవనీ, అన్నిరంగాలలో చాలఅభివృద్ధి జరగడంతోబాటు కొన్ని క్లిష్ట పరిస్థితులుకూడ తలెత్తినవి. అవి రాష్ట్రం పురోగమిస్తున్నది. దీనితో సమస్యలన్నీ పరిష్కారం కాగలవు. విదేశీ ప్రమాదంకంటె అంతర్గత కలహాలే దేశాన్ని ఎక్కువ బలహీన పరుస్తాయని శ్రీ నెహ్రూ అన్నారు.

ఇండో-కాశ్మీర్ సంబంధాలు

శ్రీ నెహ్రూ ఇండో-కాశ్మీర్ సంబంధాల్ని ప్రస్తావించి న్యాయ రాజ్యాంగ, చారిత్రక సంబంధ బాంధవ్యాలతో బాటు స్వాతంత్ర్యానికై మన సమిష్టి పోరాటం మనల్ని మరింత సన్నిహితపర్చిందని నెహ్రూ అన్నారు. కాశ్మీర్ చాల పెద్దసమస్య, దానివలన భారత దేశానికి జాతీయంగా, అంతర్జాతీయంగా బాధ్యతలు పెరిగినవి. ప్రతి భారతీయుడూ ఈ సమస్యా పరిష్కారంపట్ల చాల ఆసక్తిని కలిగిఉన్నారు. కేవలం గాలి కబుర్లవలన కాశ్మీర్ సమస్య పరిష్కారంకాదు. పరిస్థితిలోని వాస్తవికాంశాల్ని ప్రపంచ ప్రజలు గమనించాలి. భారతదేశం సత్యాన్ని చెప్పడానికే కృతనిశ్చయమై ఉంది.

న్యూయార్క్‌కు నేడే మీనన్ ప్రయాణం

ఈలోగా కాశ్మీర్‌లోని యిటీవలి పరిస్థితి పరిశీలన

న్యూఢిల్లీ, సెప్టెం 12: రక్షణమంత్రి శ్రీ వి.కె. కృష్ణమీనన్ నిన్న ప్రధాని నెహ్రూతో బాటు కాశ్మీర్ వెళ్ళి నేడిక్కడకు తిరిగివచ్చారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి వెళ్లే భారత ప్రతినిధి వర్గానికి ఆయన నాయకత్వం వహిస్తారు. న్యూయార్క్‌కు బయలుదేరి వెళ్ళేముందాయన కాశ్మీర్ వెళ్ళడం అక్కడి పరిస్థితిని- ముఖ్యంగా జమ్ము, కాశ్మీర్‌లో పాకిస్తాన్ అక్రమ చర్యల్ని- పరిశీలించడానికేనని తెలుస్తున్నది. భద్రతా మండలిలో జారింగ్ నివేదికపై చర్చజరిగేటప్పుడు కాశ్మీర్ ప్రభుత్వం యిచ్చిన లెక్కల వివరాల్ని మీనన్ ఉపయోగించుకుంటారు- రేపు బయలుదేరి న్యూయార్క్‌కు వెళుతున్న మీనన్ మైరోలో నాసర్‌ను కలసి మధ్యప్రాచ్యం - ముఖ్యంగా సిరియా- పరిస్థితిపై ఈజిప్టు ప్రెసిడెంటుతో చర్చలు జరుపుతారు.

రాష్ట్ర ఉద్యోగుల జీతాల సమస్య

ఏ మాత్రం కేంద్రానికి ప్రమేయం లేదని లోకసభలో ఆర్థిక మంత్రి ప్రస్తావన

న్యూఢిల్లీ, సెప్టెం 12

తమ ఉద్యోగుల జీత భత్యాలను గురించి పరిశీలన జరుపవలసిందిగా రాష్ట్రాలను కేంద్రం కోరలేదని శ్రీ రామకృష్ణారెడ్డి ప్రశ్నకు జవాబుగా ఆర్థిక మంత్రి శ్రీ టి- టి- కృష్ణమాచారి తెలియజరిచారు-

పోనీ తమ క్రిందఉన్న ఉద్యోగుల జీతాలను గురించి కూడా కేంద్రం నియమించిన పే కమీషన్‌చేత విచారింప జేయవలసిందని రాష్ట్రాలు కోరుయా అని ప్రశ్నించగా అటువంటి స్పష్టమైన విజ్ఞప్తి ఏమీ కేంద్రానికి చేరలేదని ఆర్థిక మంత్రి అన్నారు.

మద్రాసునుండి కేంద్రార్థిక మంత్రిని కలిసిన రాయబార వర్గానికి హామీ యివ్వడం జరిగిందా అన్న ప్రశ్నకు యీ విషయంలో ఏ కృషి గాని రాష్ట్ర ప్రభుత్వాలనుండి ప్రారంభం కావాలనీ కేంద్రం సలహా ను కోరితే ఇవ్వగల సలహా ఇస్తామనీ శ్రీ టి. టి. కె. అన్నారు.

ప్రభుత్వ శ్రేయస్సు దృష్ట్యానైనా రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల జీతాలు కేంద్రోద్యోగుల జీతాల స్థాయికి తేవడాలని ప్రధాని నెహ్రూ అని ఉన్నారు కాబట్టి ప్రభుత్వం ఏ విధానాన్ని అనుసరిస్తుందని ప్రశ్నించగా శ్రీ టి.టి.కె. రాష్ట్రోద్యోగుల డిమాండ్లపై ప్రధాని సానుభూతిని వెల్లడించారేగాని ఆ కోర్కెలను తీర్చడం సమస్య పూర్తిగా వేరువిషయమని జవాబిచ్చారు.

కేంద్రంలోగాని రాష్ట్రంలోగాని ఒకేతరహా ఉద్యోగులందరికీ ఒకేగ్రేడు ఉండాలన్నది ప్రభుత్వ విధానమేనా అని వేయబడిన ప్రశ్నకు శ్రీ టి.టి.కె. అది కేంద్ర ప్రభుత్వోద్యోగుల విషయములో మాత్రమే వర్తిస్తుందన్నారు. రాష్ట్రాలనుకూడా అలాగే చేయమన్నట్లయితే అందుకయ్యే ఖర్చు కేంద్రం మీద పడతారు కనుక రాష్ట్రాలకు అమాట కేంద్రం చెప్పజాలదనీ గతపదాది అభివృద్ధి కౌన్సిల్‌లోజరిగిన చర్చల ఫలితంగానే రాష్ట్రాల్లో ఎస్. టి. ఓ. లకు టీచర్లకు కొద్దిపాటి లాభం కలిగించబడిందనీ అందులోనూ కొంత ఖర్చు కేంద్రం భరిస్తున్నదనీ కూడా శ్రీ టి. టి. కె. వివరించారు.

1.6 లక్షల టన్నుల బియ్యందిగుమతి చేసుకొన్నా బెంగాల్‌లో తిండికొరత

ఉచితంగా కూడ బియ్యం సరఫరాకు ప్రభుత్వం పూనుకొంటుందని ఆహార మంత్రి శ్రీ జైన్

ఆకలి మరణాలు ప్రారంభమైనవని రేణుచక్రవర్తి ఆరోపణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12

నేడు లోక సభలో శ్రీమతి రేణు చక్రవర్తి (కమ్యూనిస్టు) ప్రతిపాదనపై పశ్చిమ బెంగాల్ ఆహార పరిస్థితిపై చర్చ జరిగినప్పుడు ప్రభుత్వం పరిస్థితికి అనుగుణంగా వ్యవహరించలేదని ప్రతిపక్ష సభ్యులేగాక పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు సభ్యులు కూడ విమర్శించారు. ప్రభుత్వం ఎక్కువగా కాగితంపై లెక్కలపై ఆధారపడి సంతృప్తి పడి ఊరుకొన్నదని వారు పేర్కొన్నారు.

1943లో బెంగాల్ కరువు అలాంటి ఎన్నడూ లేదున్నంతగా ఆహార తీవ్రత ఏర్పడలేదని శ్రీమతి రేణు చక్రవర్తి అన్నది. జిల్లాలనుండి ఆకలిగొన్న ప్రజలు ఆకుల కొరకై కలకత్తాకు వచ్చి చేరుతున్నారనీ, ఆకలి మరణాలు ప్రారంభమైనవనీ ఆమె అన్నారు. కాని ప్రభుత్వం పూర్వ బ్రిటిష్ ప్రభుత్వంవలెనే వీటిని నిరాకరిస్తున్నది. కొన్నిచోట్ల తలిదండ్రులు కన్నపిల్లలనే అమ్ముకొంటున్నారు. రాష్ట్ర ఆహారమంత్రి చెప్పిన దానికంటె ఎక్కువ ధాన్యం నిల్వలోఉంది. మిడ్నాపూర్‌లోనే 20 లక్షల మణుగుల బియ్యం నిల్వఉన్నవి. ప్రభుత్వ మంత్రాంగం అవినీతితో ఉన్నందున దీనిని అదుపులో పెట్టలేదు.

ఆహారమంత్రి శ్రీ జైన్ చర్చకు సమాధానమిస్తూ కలకత్తా కేంద్రిగోదాములలో కావలసినన్ని బియ్యం నిల్వ ఉన్నవనీ, ఎట్టి ఆందోళనకూ తావులేదనీ అన్నారు. ఒక నెల రోజులలో "బాసే" పంట మార్కెట్‌కు వస్తుంది. అప్పుడు ప్రస్తుత క్లిష్టపరిస్థితి తొలగి పోతుంది. అయితే డిసెంబర్ మధ్యలో "అమన్" పంట మార్కెట్‌లోనికి వచ్చేవరకూ పరిస్థితిని జాగ్రత్తగా కనిపెట్టి చూడాలి.

ఆంధ్ర, ఒరిస్సా, మధ్యప్రదేశ్‌ల నుండి కలకత్తాకు చాల బియ్యం సంపబడినా అధికధరలు ఉన్నవని శ్రీ జైన్ అంగీకరించారు ఈ సంవత్సరం మొదటి 8 మాసాలలో ఈ విధంగా 160 వేల టన్నుల బియ్యం దిగుమతి చేసుకోవడం జరిగింది 1955-56 సంవత్సరంలో మొత్తం 98 వేల టన్నుల బియ్యమే దిగుమతి చేసుకోబడినవి. 1956 సంవత్సరంలో చివరి 9 మాసాలలో 111 వేల టన్నుల బియ్యం ఎగుమతి చేసుకోబడినవి.

మరో 25 లక్షల మంది ప్రజలు పరిపరివంత అహారపు పంపిణీ పథకానికి లుకు పంపించబడుతుంది. రాష్ట్రంలో 40 శాతి వరకూ అనగా 125 లక్షల ప్రజలకు తిండి పెట్టే బాధ్యతను స్వీకరించాను. పశ్చిమ బెంగాల్ నాపై చేసిన బాధ్యతకూడ అదే" అని జైన్ అన్నారు.

రాష్ట్రంలోగలధరలకంటె తక్కువ ధరలలో సరసధరల పాపులలో తిండిగింజలు అమ్మబడుతున్నా కొందరు ప్రజలు కొనలేకపోతున్నారనీ, వీరికి ఉచితంగా తిండిగింజ లివ్వాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని కోరామని జైన్ అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా గాని, సబ్సిడైజ్డు రేట్లలోగాని రేషన్లు యిచ్చేటట్లు భారత ప్రభుత్వం వద్ద ఒక రిలీఫ్ పథకం ఉంది. రు. 2 కోట్ల వరకూ అయిన ఏఖర్చునైనా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సమానంగా భరిస్తాయి. ఆపైన అయిన ఖర్చులో 75 శాతిని కేంద్రం, 25 శాతిని రాష్ట్రం భరిస్తుంది. 25 లక్షల మందికి తిండి పెట్టడానికి వాగ్దానంచేశాం. అందువలన తగినన్ని తిండిగింజలు రాష్ట్రములో ఉండేటట్లు చేయడమే కేంద్రం బాధ్యత. దీనిని మేము నిర్వహించాం ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వంగాని మరెవ్వరుగాని ఫిర్యాదు చేయలేదు. సహరపనులు, రెస్టు పనులు చేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. వీటిని అమలు జరిపితే పరిస్థితి బాగుపడి, క్లిష్టత తొలగిపోతుందని శ్రీ జైన్ అన్నారు.

బరువైన ఎం. పి. లకు ప్రత్యేక సంఘం

నేడే లాల్ బహదూర్ శాస్త్రిచే ప్రారంభోత్సవం!

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12

పార్లమెంటు సభ్యులలో ఎవరు ఎక్కువ బరువైనవారు అనే ప్రశ్నను గురించి అప్పుడప్పుడు లాబీలలోచర్చజరుగుతుంటుంది. ఫలితంగా నేడు "ఫ్రీం మండలి" అనే స్థూలకాయులైన ఎం.పి.ల సంఘం ఏర్పడింది.

300 పౌన్లబరువుగల ఈశ్వర్ అయ్యర్ (లోకసభకమ్యూనిస్టు సభ్యుడు) దీనికి అధ్యక్షుడుగా, 250 పౌన్లబరువుగల రాంసుభాగ్ సింగ్ (కాం) అర్గనైజింగ్ కార్యదర్శిగా ఎన్నుకోబడినారు.

250-300 పౌన్ల బరువు గల వారే ఈ మండలిలో సభ్యత్వానికి అర్హులు మిగిలినవారు పరిశీలకులుగా చేరవచ్చు. కాకూర్ రాజీ ప్రసాద్ సింగ్ (సభ్యుడు) కూడ ఈశ్వర అయ్యర్ వలె 300 పౌన్లి బరువున్నారు.

పార్లమెంటుసభ్యులందరిలో "పొట్టి" అయిన కేంద్ర రవాణాల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి రేపు ఈసంఘానికి పార్లమెంటు హౌస్‌లో ప్రారంభోత్సవం చేస్తారు.

ఈమండలికి పోషకులు కావలసిందిగా స్థూలకాయులయిన పంతం మంత్రి పంత్ లోకసభ స్పీకర్ అనంతశయనం అయ్యంగార్ కోరబడినారు.

డా॥ గిద్వానీ అస్తమయం

బొంబాయి, సెప్టెంబరు 12

అఖిలభారత కాంగ్రెసుకమిటీ సంఘాధ్యక్షుడు, ప్రముఖ కాంగ్రెసునాయకుడు అయిన డా॥ చోటిరాం గిద్వానీ (68) నేటిరాత్రి 11-30 గంటలకుసిటీనర్సింగ్ హోంలో చనిపోయారు.

ఆయన గతనాల్గుమాసాలుగాజబ్బుపడి ఉన్నారు. ఆయనకు ఊపిరితిత్తుల కేన్సర్ వచ్చింది.

గోవా విమోచనానికి కొత్త పథకం

శ్రీ డిసౌజ వివరణ

బొంబాయి, సెప్టెం 12

భారత దేశంలోని గోవా తదితర పోర్చుగీసు స్థావరాల విముక్తికానికి నాల్గు అంశాల కొత్త కార్యక్రమాన్ని గోవా జాతీయ సంఘాధ్యక్షుడు శ్రీ ఎం-డి సౌజ నేడు విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు-

ఈ కొత్త విధానం భారత ప్రభుత్వానికి పంపించబడిందనీ, గోవన్ జాతీయులు పోర్చుగీసు భూభాగాలలో సంచరించడంపై భారత ప్రభుత్వం విధించిన నిబంధనల్ని సడలించడం ముఖ్యమని ఈ విధానంలో పేర్కొనబడింది- అహింసాత్మకంగా గోవా విమోచనం జరపడానికి తన పార్టీ త్వరలో గోవన్ సత్యాగ్రహోద్యమాన్ని పోర్చుగీసు స్థావరాలలో నిర్వహిస్తుందని ఆయనన్నారు.

పాక్ 'జహాద్' నినాదాలకు బెదిరేదిలేదు

కాశ్మీర్‌పై దాడిచేస్తే తుదిక్షణం వరకూ భారతీయులంతా పోరాడి రక్షించుకొంటారు

ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

శ్రీనగర్, సెప్టెం 12

ప్రధాని నెహ్రూ నేడిక్కడ రాష్ట్ర మిలటరీ ట్రూప్స్ మరియు జవానుల నుద్దేశించి ప్రసంగిస్తూ సరిహద్దు నుండి వినవచ్చే "జహాద్" నినాదాలు, బెదిరింపులకు ఇండియా బెదరబోదన్నారు. "ఇండియా ఎవరిపైనా ఎన్నడూ దాడి చేయదు, కాని ఎవరైనా దండెత్తివస్తే ఆఖరి మనిషి వరకూ దేశరక్షణకు పోరాడి తీరుతాం" అని ఆయన ఉద్ఘాటించారు.

కాశ్మీర్ పై దాడి జరిగితే ఇండియాపై జరిగినట్లే భావించబడుతుందని ఇండియా పాకిస్తాన్‌కు, మొత్తం ప్రపంచానికే స్పష్ట పరిచిందని శ్రీ నెహ్రూ అన్నారు. "కాశ్మీర్ భారతదేశ అంతర్భాగం. దానిపై దురాక్రమణజరిగితే దానిని రక్షించడం మన ధర్మం" అని శ్రీ నెహ్రూ అన్నారు.

కాశ్మీరీయుల కోరికపైనే భారత సైన్యం కాశ్మీర్‌లోనికి వెళ్లిందనీ, అంతకు ముందు కాశ్మీర్ ప్రజలు అనేకత్యాగాలతో దురాక్రమణదార్లను ఎదిర్చి పోరాడారనీ శ్రీ నెహ్రూ వివరించారు. కాశ్మీరీయులు పరిపాలనలో ఐక్యం కలిగించుకొనడానికే గాకహరికి సహకరించడానికే భారత సైన్యాలు అందు ప్రవేశించినవి. ఆ సైన్యం ప్రజలకు సేవ చేస్తుంది. కొరియా, ఇండోచైనా, ఈజిప్టులలో భారతసైన్యం వహించిన 'శాంతిపాత్ర'ను యావత్ ప్రపంచం కీర్తించినది. భారత సైన్యాల్ని ఈజిప్టులోనివారు తదితరులు చాల ప్రశంసిస్తున్నట్లుయిటీవల అక్కడికివెళ్ళిన జనరల్ తిమ్మయ్య తెలియజేశారని నెహ్రూ అన్నారు

జమ్ము, కాశ్మీర్‌లో ఇటీవల సంభవించిన వరదలలో భారతదళాలుచాల సేవ చేసినవని శ్రీ నెహ్రూ ప్రశంసించారు. వారికృషిని కాశ్మీరీయులేగాక మొత్తం దేశం అంతా కొనియాడింది.

ఆ తరువాత శ్రీ నెహ్రూ వైమానికుల సమావేశంలో ప్రసంగిస్తూ యిటీవల వరదబాధితులకు విమానాలనుండి ఆహారాన్ని పడవేసి వారుచేసిన సేవను ప్రశంసించారు. గొప్ప విషయాల్ని సాధించడానికి గొప్పధైర్యం, ఓర్పు అవసరమని ఆయనన్నారు.

శ్రీ నెహ్రూ నేడు యిక్కడకు 15 మైళ్ళ దూరంలోగల ఆరోగ్య కేంద్రం చాచిగాంవద్ద భోజనం చేశారు.

ఇంతకుముందు షేక్ అబ్దుల్లాముఖ్య సహచరుడైన మౌల్వీమహ్మద్ సయ్యద్ నెహ్రూతో అరగంటసేపు మాట్లాడారు.

కాశ్మీర్‌లోని వరదప్రాంతాల

భారత ప్రధానిచే విమానంద్వారా పరిశీలన

శ్రీనగర్, సెప్టెం 12

కాశ్మీర్ లోయలో వరదలవల్ల నష్టపడిన ప్రాంతాల నేడు ఒక గంటసేపు ప్రధాని నెహ్రూ విమానంద్వారా చూచారు. వీరివెంట ఈ విమాన సర్వేలో సర్దార్ రియాసత్ కరన్ సింగ్, కేంద్ర రక్షణమంత్రి కృష్ణమీనన్, కాశ్మీర్ ప్రధాని బక్షీ గులామ్ మహ్మద్, లెఫ్టినెంట్ జనరల్ కుల్వంత్ సింగ్, లెఫ్టినెంట్ జనరల్ ఇదాలియా, మేజర్ జనరల్ ఎస్. మిశ్రా, రాష్ట్ర ప్రధాన ఇంజనీర్లు పాల్గొన్నారు.

ప్రధాని నెహ్రూ విమానంద్వారా పరిశీలన జరుపుటకు ముందుగా భారత సైన్యం రాష్ట్ర సిపాయీల సమావేశంలో ప్రసంగించారు. నిన్న సాయంత్రం భారత ప్రధాని కాశ్మీర్ రాష్ట్ర వివిధ సమస్యలపై బక్షీ గులామ్ అహ్మద్‌తో చర్చలు జరిపారు. ఈ చర్చలందు కేంద్ర రక్షణమంత్రి కృష్ణ మీనన్‌గూడా పాల్గొన్నారు. భద్రతా సంఘం ముందుగల కాశ్మీర్ సమస్యపై ఇటీవల ఈ రాష్ట్రంలో కలిగిన రాజకీయ పరిణామాలు చర్చింపబడినవని భావింప బడుచున్నది.

గెస్టుహౌస్‌లో క్రొత్తగా ఏర్పరచబడిన డెమాక్రటిక్ నేషనల్ కాన్ఫరెన్స్ నాయకులు జి. ఎమ్. సాదిక్, మీర్ ఖాసిం, ఎస్. ఎల్. డోగ్రా, డి. పి. ధార్ కలసి సంప్రదించారు.

ఇండియాకు అమెరికా ఋణం?

భారతరాయబారిపేమైనాచర్చలు జరిపినాడా?

వాషింగ్టన్, సెప్టెంబరు 12

భారత ప్రభుత్వం ద్విపక్షీయపంచవర్ష ప్రణాళికను విజయవంతంగా కొనసాగించగలిగేందుకు దాదాపు ఐదారు వందల మిలియన్ డాలర్ల అమెరికా ఋణసాధనమునుగురించి వాషింగ్టన్‌లోని భారత రాయబారి శ్రీజి.ఎస్. మెహతా మధ్యప్రాచ్య ఆగ్నేయాసియా వ్యవహారాల అండర్ సెక్రటరీ విలియం రాబర్ట్‌తో చర్చించినట్లు అభిజ్ఞవర్గాల ద్వారా తెలియవచ్చింది.

భారత రాయబార కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో యీవిషయం ప్రస్తావించబడలేదు.

ఆంధ్ర-మైసూరు ముఖ్యమంత్రుల చర్చలు

హైదరాబాదు, సెప్టెంబరు 12

ఆంధ్ర ప్రదేశ్, మైసూరు ప్రభుత్వాలమధ్య అపరిష్కృతంగా మిగిలిపోయిన అనేక సమస్యలను గురించి చర్చించుకొనే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మైసూరు ముఖ్యమంత్రి త్వరలో సమావేశం కాబోతున్నారు. ఈసమావేశానికి ఉభయ ప్రభుత్వాల పి.డబ్ల్యు.డి. మంత్రులూ హాజరవుతారు కూడా.

ఈ సమావేశము తుంగభద్ర డాం ప్రాంతంలోని మునీరాబాద్‌లో అక్టోబరు 5, 6 తేదీలో జరుగగలదు.

ల్యాండ్ రివిన్యూ చట్టము

హైదరాబాద్, సెప్టెం 12

1317ఫసలీ హైదరాబాదు ల్యాండ్ రివిన్యూ చట్టము క్రిందగల నిబంధనల మేరకు నిజామాబాద్ డిప్యూటీ కలెక్టరు శ్రీగులాం దస్తగిరి ఖురేషీకి, తన క్రిందపని చేస్తున్న తహశీల్దార్లు సవరణ చట్టం సందర్భంగా ఇచ్చిన నిర్ణయాలపై చేయబడు అపీళ్ళను విచారించే అధికారం ఇవ్వబడింది ఈ ప్రకటన ఆంధ్రప్రదేశ్ గెజెట్‌లో ప్రకటించబడిన తేదినుండి యీ అధికారం అమలోకి వస్తుంది.

3

హైదరాబాదులో కొత్త ట్రాఫిక్ నిబంధనలు

హైదరాబాద్, సెప్టెం 12

నగర పోలీసు ట్రాఫిక్ శాఖ వారు సెప్టెంబరు 16 వ తేదీ నుండి అమలు జరుప బోతున్న కొత్త ట్రాఫిక్ ఏర్పాట్ల ప్రకారం ఆబిడ్ రోడ్, సిద్దంబర్ బజార్ రోడ్లమీద ఉదయం 9 నుండి12, సాయంత్రం 3నుండి 6 గంటల మధ్య లారీలు, ఎడ్లబండ్లు ప్రయాణం చేయడానికి అనుమతింపబడవు. కింగ్‌కోఠి రోడ్‌పై ఉదయం 9 నుండి 11, సాయింత్రం 3 నుండి 5 గంటల మధ్య ఒక వైపు ప్రయాణం మాత్రమే అనుమతింపబడుతుంది. అంటే గ్రామర్‌స్కూల్ నుండి కింగ్ కోఠివైపు ఆగంటల్లో సైకిళ్లను కూడ పోనివ్వరు. స్పేన్లీహైస్కూలు రోడ్‌లో కూడ డి.పి.ఐ ఆఫీసు వైపు నుండి ఆ గంటల్లో శకటాల ప్రయాణం నిషేధింపబడుతుంది. ట్రూప్ బాజార్, జాంబాగ్ రోడ్ మున్నగు చోట్లకూడ యీ చర్యలే గైకొనబడుతున్నాయి. ఇందుకు సంబంధించిన బోర్డులు ఆయాస్థలాల్లో ఏర్పాటు చేస్తున్నారు.

అంతేకాక ఉభయ నగరాల్లోనూ రోడ్ల మీద రిక్షాలు సైకిళ్లు మున్నగు స్వల్ప వేగ వాహనాలు పోవడానికి మాత్రమే అనుమతింపబడేస్థలాలన్ని నిర్దేశిస్తూ చిన్న గోడలు నిర్మించనున్నట్లు కూడా తెలుస్తున్నది ముకరం జాహీరోడ్‌లో యీపనిప్రారంభిస్తారు. అప్పుడు రోడ్ల మధ్య యీనిమిత్తమే ఉంచిన డ్రమ్ములు తొలగింపబడుతాయి.

న్యూయార్క్‌కు నేడే మీనన్ ప్రయాణం

ఈలోగా కాశ్మీర్‌లోని యిటీవలి పరిస్థితి పరిశీలన

న్యూఢిల్లీ, సెప్టెం 12: రక్షణమంత్రి శ్రీ వి.కె. కృష్ణమీనన్ నిన్న ప్రధాని నెహ్రూతో బాటు కాశ్మీర్ వెళ్ళి నేడిక్కడకు తిరిగివచ్చారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి వెళ్లే భారత ప్రతినిధి వర్గానికి ఆయన నాయకత్వం వహిస్తారు. న్యూయార్క్‌కు బయలుదేరి వెళ్ళేముందాయన కాశ్మీర్ వెళ్ళడం అక్కడి పరిస్థితిని- ముఖ్యంగా జమ్ము, కాశ్మీర్‌లో పాకిస్తాన్ అక్రమ చర్యల్ని- పరిశీలించడానికేనని తెలుస్తున్నది. భద్రతా మండలిలో జారింగ్ నివేదికపై చర్చజరిగేటప్పుడు కాశ్మీర్ ప్రభుత్వం యిచ్చిన లెక్కల వివరాల్ని మీనన్ ఉపయోగించుకుంటారు- రేపు బయలుదేరి న్యూయార్క్‌కు వెళుతున్న మీనన్ మైరోలో నాసర్‌ను కలసి మధ్యప్రాచ్యం - ముఖ్యంగా సిరియా- పరిస్థితిపై ఈజిప్టు ప్రెసిడెంటుతో చర్చలు జరుపుతారు.

అవివాహిత మాత

బిడ్డను హత్యచేసినట్లు చేయబడిన ఆరోపణపై విచారణ

హైదరాబాద్, సెప్టెంబర్ 12

పెండ్లి కాకుండా బిడ్డను కని ఆవిషయాన్ని కప్పిపుచ్చడానికి బిడ్డను బయటకు విసిరివేసిన కుమారి కాంత అనే యువతిపై గల కేసు విచారణలో నగర మేజిస్ట్రేట్ శ్రీ బి. శ్రీనివాసరావు ముందు నేడు వాదాలు ముగిసినవి.

1957 ఫిబ్రవరి 7 వ తేదీన కుమారి కాంత శిశువును కని ఆవిధంగా పారవేసిందని ప్రాసిక్యూషన్ కథనం. ఆమెను అరెస్టు చేసి కేసుపెట్టారు.

డా॥ రాధాకృష్ణన్ హనోయ్‌రాక

హనోయ్, సెప్టెం 12

భారత ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ అధికార పర్యటనపై [illegible] కాంలోడియానుండి ఉత్తర [illegible] రాజధాని హనోయ్ చేరారు. [illegible] ఉత్తర వియ్నాం [illegible] హోచిమిన్ ఇతర స్థానిక [illegible] అయనకు ఘన స్వాగతం [illegible]. [illegible] వందనం తర్వాత హోచి [illegible] డా॥ రాధాకృష్ణన్ విధుల్లో ఊరేగింపుగా బసకు చేరుతున్నారు.

ఇక్కడనుండి రాధాకృష్ణన్ పెకింగ్ వెళ్తారు. మంగోలియా, హాంగ్ కాంగ్, సైగాన్‌ల పర్యటనలు కూడా ముగించుకొని ఢిల్లీ చేర్తారు.

శ్రీ ధేబర్ ఆంధ్రప్రదేశ్ పర్యటన

ఆదివాసుల సమస్యలపై అవగాహనకు

హైదరాబాద్, సెప్టెం 12

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ధేబర్ ఆంధ్రప్రదేశ్‌లో సెప్టెంబరు 26 నుండి వారంరోజులు పర్యటించనున్నారు. ఇక్కడ ఆదివాసుల పరిస్థితుల నాయన యీ పర్యటనలో స్వయంగా తెలుసుకుంటూరు.

నెల్లూరు, విశాఖపట్నం, శ్రీకాకుళం, వరంగల్, అమరాబాద్ తదితర ప్రాంతాలు తిరిగి శ్రీ ధేబర్ హైదరాబాద్ విచ్చేసి మంత్రులతోను, అధికారులతోను కొండజాతులవారి సమస్యలపై చర్చలు జరుపుతారు.

మార్గరెట్ - వాల్స్ వివాహ వార్తాఖండన

లండన్, సెప్టెం 12

నిన్న డెయిలీస్కెచ్ ప్రకటించిన మార్గరెట్- వాల్స్ వివాహ అవకాశాన్ని గురించిన వార్తను నేడు స్వయంగా విల్లీవాల్స్ నిరాకరించాడు. కొన్నాళ్ల వరకూ - కొన్నేళ్లవరకూ కూడా-తాను వివాహమాడబోనని వాల్స్ చేసిన ప్రకటనయీవేళ డెయిలీ ఎక్స్‌ప్రెస్‌లో ప్రకటించబడింది.

ఢిల్లీలో మద్యపానం తగ్గుదల

న్యూఢిల్లీ, సెప్టెం 12

న్యూఢిల్లీలో విదేశీసారాయమైనా, స్వదేశీ సారాయమైనా త్రాగడం తగ్గిందని లోకసభలో హోం శాఖ మంత్రి శ్రీ దాతార్ తెలిపారు. దేశీయ సారాయం వాడకమైతే 80 శాతం నుండి 50 శాతానికి తగ్గిందట.

FOR FIRST CLASS DRY CLEANING
Remember
Fashions
ELECTRIC
DRY-CLEANERS

AIR CRAFT DISPLAYING
GANESH

'న్యూయార్క్‌లో రాజు'

చాప్లిన్ కొత్త అమెరికా వ్యతిరేక చిత్రంపై పత్రికాగోష్ఠి

లండన్, సెప్టెం 11

"న్యూయార్క్‌లో రాజు". ఇది చార్లీ చాప్లిన్ కొత్త చిత్రం. దీన్ని నిన్న లండన్‌లోని సావాయ్ హోటల్‌లో విలేఖరుల గోష్ఠి అనంతరం అంతర్జాతీయ పత్రికా ప్రతినిధులకు చార్లీ చాప్లిన్ ప్రదర్శించాడు.

అమెరికన్లు తనచిత్రాన్ని అమెరికా వ్యతిరేక చిత్రమంటారని పేర్కొంటూ చాప్లిన్ తాను అమెరికాను దుయ్య బట్టలేదనీ కొంత మైనార్టీ వర్గాన్ని దుయ్య బట్టానని అన్నాడు. అమెరికాలో తన ఫిలిం ప్రదర్శించడానికి చాప్లిన్ ఒప్పుకోలేదు. ఎందుకంటే అమెరికా సెన్సార్ అధికారులు దీన్ని అంగీకరించరు, అంతేకాక పలువురు అమెరికన్లు అభిప్రాయం కూడ ఆ ఫిలిం అమెరికాలో ప్రదర్శించ కూడదనే.

యూరోపులోనే చాప్లిన్ నివసించదలిచాడు. ఇందుకువిచారించడం లేదంటూ తనఆదాయంలో చాలవరకు విదేశాలనుండే వస్తుంది, అందులో నూటికి మూడు పాళ్లు అమెరికా ఆదాయపు పన్నుగా పోతుందని చాప్లిన్ ప్రస్తావించాడు. అయితే చాప్లిన్ అమెరికన్లలోమైనార్టీని గురించి మాత్రమే దుయ్యబడుతున్నా డన్న మాట అని ఒక విలేఖరి అనగా అవును ఆమైనార్టీ ప్రజ ఉన్నంతకాలం నేను అమెరికాకు రాను అని చాప్లిన్ అన్నాడు.

తగినంత మంది సూచికాభినయం చేయగల వారుంటే తన భాషలో మాత్రమంటా మూకీనాటే తీసే వారని నని కూడ చాప్లిన్ అన్నాడు.

బ్రిటిష్ టెలివిజన్ కార్యక్రమంలో పాల్గొనిచ్చగించిన చాప్లిన్ అమెరికన్ టెలివిజన్ కంపెనీ కోరికే నిరాకరించాడు.

బాణసంచా అంటే పెద్దలకే ఆకర్షణ

న్యూఢిల్లీ, సెప్టెం 11

దీపావళి అక్టోబర్ విప్లవ దినోత్సవం కంటె ముఖ్యమైనదని నేడు లోకసభలో ఒకసభ్యుడన్నాడు.

మంచు గుండు సామగ్రి రవాణా నిషేధంపై జరిగిన చర్చలో శ్రీ వి.పి. నాయర్ (కమ్యూ) ఈపండు దీపావళిని ఎందుకు నిషేధించు కోరాదు? అని [illegible] "మీరు అక్టోబర్ విప్లవ [illegible] మానుకోవచ్చు కాని [illegible] మానుకోలేము. అది [illegible] చతుర్దశి రోజు [illegible] అని శ్రీ పట్టాభి రామన్ అన్నారు. "అయితే జరుపుకోండి" అనినాయర్ అన్నారు

ప్రేలుడు వస్తువు అంటే పిల్లలకే కాదు పెద్దలకు కూడ ఆకర్షణ అని నేడు లోక సభలో ధ్యోతక మైంది.

దీపావళి తుపాకి కాల్చుతుంటే చూసి లక్షలాది మంది ఆనందిస్తారనీ, ఆపిస్టల్ కల్గించే ధ్వని రసకిష్టమనీ డా॥ పి.సుబ్బరాయన్ అన్నారు. "ఆయన చాల యువకుడు అందుకే అవంటే యిష్టం" అనిపట్టాభిరామన్ అన్నారు.

30 వ సంయుక్త వారము

అంజలీ పిక్చర్స్

సువర్ణసుందరి

(తెలుగు)

తా: అంజలి, నాగేశ్వరరావు, రేలంగి' రాజసులోచన, గుమ్మడి, ఇ.వి.సరోజ

సి. యస్, ఆర్, బాలకృష్ణ

రీగల్ హైద్రాబాద్.

17 వ వారము

ప్రభాత్, నిజామాబాదు

4 వ వారము

నాగేశ్వర్, కొత్తగూడెం.

Trupix.) ఛమ్రియా రిలీజ్.



హేవళంబి సం॥ భాద్రపద బ॥ చవితి రా. 7—14 అశ్వి. ప. 3-31 ప. వ 11—6 మొ; 12-52 వరకు. పునః రా. వ. 1—57 మొ; 3—41 వరకు. సంకట చతుర్థి

(శాలివాహనశకము: 22-6-1879 1957 సెప్టెంబరు 13 శుక్రవారము.

ఇదేనా ప్రజారాజ్యం?

ప్రజా రాజ్యమంటాము కాని అధికారం పైనున్న కొలది మంది చేతిలో వున్నది. పైనున్న ఒకరిద్దరి చేతులలో లక్షలాది ప్రజల భవితవ్యమున్నది. వారు కొంచెం పొరపడినారంటే లోకం క్షోభించిపోతుంది. వ్యక్తిగతం, ప్రత్యేకం అన్నది మనిషికి జీవనములో యెక్కడా యేమీ లేదు. ఇది మహా భయంకరమైన పరిణామం. ప్రజారాజ్యంలో వ్యక్తి తనకు సంబంధించిన ముఖ్య విషయాలలో జవాబ్దారీని తానే వహించే అవకాశం వుండవలెను. అట్టి సంగతులలో నిర్ణయాధికారం వ్యక్తికి వుండవలెను. ఇది గ్రామరాజ్యంలోనే సంభవమవుతుంది. గ్రామ గ్రామాన శాంతి - సేవాదళాలు నిర్మాణమైతే గ్రామ రాజ్యానికి బాట యేర్పడుతుంది.

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1957 సెప్టెంబరు 13

శుక్రవారము

విద్యార్థులు-రాజకీయాలు

ఈమధ్య ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేనసాచారుగారు ఒకానొక విద్యార్థిసమావేశములో ప్రసంగించుచు విద్యార్థులకు రాజకీయాలతో ఉండవలసిన సంబంధమును గూర్చి ప్రస్తావించియున్నారు. ఈ సమస్య యీనాడు చాల ముఖ్యమైన సమస్యగానున్నది. పెద్దలు చాల మంది యీ విషయమై తమ అభిప్రాయాలను పదే పదే వెల్లడి చేయుచున్నారు. ఆంధ్ర ప్రదేశ్ గవర్నరుగారు తమ ప్రసంగములో ".....మీరు రాజకీయాలలో పాల్గొనగూడదనిచేసికొనిన నిర్ణయము వివేకవంతమైనది. ఇతరుల ఆకర్షణీయమైన ఉపన్యాసాలచేత మీరు వ్యామోహితులు కావద్దు. మీది విద్యార్థిసంఘము, కార్మిక సంఘము కాదు. నినాదాలుచేయుచు మీరు మీ సమయమును వ్యర్థముచేసినచో తరువాత నష్టపడవలసి రాగలదు" అని తెలిపియున్నారు. శ్రీ భీమసేనసాచారుగారు స్వయముగా తీవ్ర రాజకీయాలలో పాల్గొని, అందలి లోతుపాతులను బాగుగా గ్రహించిన మహాశయుడు. అందుచేత వారు రాజకీయాలతో విద్యార్థులకు ఉండవలసిన సంబంధమును గూర్చి చెప్పిన మాటలు ప్రత్యేక ప్రాధాన్యత కలవిగా నున్నవి.

ఈనాడువిద్యార్థులలో రెండు లోపాలు స్పష్టముగా కనుపించుచున్నవి. ఒకటి క్రమశిక్షణ లేక పోవుట; రెండు విద్యా ప్రమాణముయొక్క తరుగుదల. ఇవి భావితరముల అభివృద్ధికి గొడ్డలి పెట్టువంటివి అందుచేత యీ రెండు లోపములను గూర్చి మనము ప్రత్యేకశ్రద్ధను వహించవలసి యున్నది. భావితరముల సక్రమశిక్షణ మన అభివృద్ధి ప్రణాళికల అన్నింటికన్న అతి ముఖ్యమైనది. రేపటి పౌరులు సక్రమముగా శిక్షణపొందనిచో సరియైన విజ్ఞానసంపద కలిగిన వారు కాకపోయినచో మన అభివృద్ధి ప్రణాళికలన్నియును బూడిదలో బోసిన పన్నీరు కాగలవు. విద్యార్థులలోని క్రమశిక్షణా రాహిత్యమునకు, విద్యాప్రమాణ పతనమునకు రాజకీయాలు ఒక ముఖ్యకారణమని చెప్పబడుచున్నది కావున విద్యార్థులు తమ శక్తి సామర్థ్యాలు వ్యర్థముచేయక, సద్వినియోగము చేయవలసియున్నది.

పరదేశ పరిపాలనక్రిందనున్న దేశములో విద్యార్థులు స్వాతంత్ర్యోద్యమమున ముందంజ వేసి, రాజకీయాలలోనికి లంఘించుటలో దోషములేదు. కాని స్వతంత్రదేశములో విద్యార్థులు ప్రత్యక్ష రాజకీయాలకు దూరముగానుండుట మంచిది. విద్యార్థులు దేశ సమస్యలను పరిశీలించవలసినదే; వానిని గూర్చి విజ్ఞానము సంపాదించుకొనవలసినదే; దేశవ్యవహారాలనుగూర్చి బాగుగా తెలుసుకొనవలసినదే. కాని ముఖ్యరాజకీయాలలో చిక్కుకొని, విద్యార్థిదశనుండి గ్రుడ్డు మనస్తత్వములలో, ప్రత్యక్ష రాజకీయాలలో మునిగి తేలుట దేశాభివృద్ధికి భంగకరమని నిస్సందేహముగా చెప్పవచ్చును. విద్యార్థులు ఆదర్శపౌరులుగా సిద్ధముకావలసిన ఆవశ్యకత కలదు. అందుకొరకు వారు మంచి క్రమశిక్షణను అలవరచుకొని, గట్టి విజ్ఞానమును సంపాదించుకొని, శారీర, మానసిక, నైతికశక్తులను శీలమును పెంపొందజేసికొని, దేశ భవిష్యత్తును దిద్దితీర్చగలస్థాయిని సంపాదించుకొనుట మిక్కిలిఅవసరము.

గద్వాల చేనేత సహకార సంఘం

ఆరవ వార్షిక సభ

గద్వాల, సెప్టెం 12

గద్వాల చేనేత సహకార సంఘం ఆరవ వార్షిక మహాసభ శ్రీ అక్కల వాసుదేవప్పగారి అధ్యక్షత క్రింద జరిగింది. దాదాపు 300 మంది చేనేత సహకార సభ్యులు పాల్గొన్నారు.

శ్రీ పాగా పుల్లారెడ్డి బి.ఎ.యల్. యల్. బి. గారు సహకార పతాకారోహణం చేశారు

హైద్రాబాదు కేంద్ర చేనేత సహకార సంఘం అర్గనైజర్ శ్రీ రాంచందర్ మహేంద్రకర్ గారు సభా ప్రారంభం చేశారు.

గద్వాల తాలుకా సహకారశాఖ ఇన్సుపెక్టర్ శ్రీ తాబొద్దిన్ గారు. ప్రభుత్వం చేనేత సహకార సంఘాలకు చేస్తూవున్న సహాయాన్ని వివరిస్తూ ఉపన్యసించారు.

శ్రీ రాంచందర్ మహేంద్రకర్ సభను ప్రారంభిస్తూ చేనేతకు ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ప్రభుత్వము కేటాయించిన మొత్తమును గూర్చి విపులముగా వివరించారు.

శ్రీ ఎ. కిష్టన్న అనంతాపురం పంచాయితి అధ్యక్షులవారు చేనేత వస్త్రోత్పత్తి విషయములో చేనేత పారిశ్రామికుల బాధ్యతలనుగురించి విపులముగా వివరించారు.

శ్రీ సి జములయ్యగారు. 1956-57 నివేదికను చదివి వినిపించారు. 1957—58 సంవత్సరం అంచనా బడ్జెట్ కూడ ప్రతిపాదించి సభ్యుల ఆమోదం పొందారు.

ఈక్రింది నూతన కార్యవర్గం ఎన్నుకొన బడింది. అధ్యక్షులు పుట్టి ఆంజనేయులు. ఉపాధ్యక్షులు చిలువేరు సంజన్న కార్యదర్శి శ్యాక తిమ్మప్ప కోశాధికారి, శ్యాక జమ్మన్న, సభ్యులు, దోర్తి శిధామప్ప, కింగాడె తుక్కారాం, రిడ్డి తిమ్మప్ప, పూరి బుచ్చన్న, ఆజుగల్ సంజన్న, చంచల చిన్న యాదన్న టి. మహబూబ్ సాబు.

కమ్యూనిస్టుల గుండాచర్యలు

వెన్నవరం, సెప్టెం 12

మానుకోట తాలూకా వెన్నవరం గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ పేరుతో ఇద్దరు గుండాల నాయకత్వం క్రింద సుమారు 15 మంది జట్టుపడ్డి గ్రామము యొక్క వాతావరణాన్ని చెడగొట్టుచున్నారు. వీరు ప్రతిరోజు తప్పత్రాగి తమకు వ్యతిరేకమయిన వారియిండ్లపై బడి అల్లరులు చేయుచున్నారు. దొంగతనాలు చేయడము వీరికి రోజువారీ కార్యక్రమములలో ఒకటి. సుమారు 15 రోజుల క్రితం ఈ గుండాలు జరిపిన అఘాయిత్యాల ఫలితంగా సుమారు 10మందికి గాయాలు తగిలినవి. గ్రామంలో ప్రముఖ రైతుఅయిన శెట్టి లచ్చయ్య గారి ఇంటిపై బడి వృద్ధస్త్రీ అయిన అచ్చమ్మను చెయ్యి విరగగొట్టినారు. ఈమె గార్ల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. సుమారు నాలుగు రోజుల క్రితం కొత్తపుల్లయ్య అను కాంగ్రెసు వాది యొక్క మొక్కజొన్న పెరడు ధ్వంసము చేసినారు కాంగ్రెసు కార్యకర్తలు అగు శ్రీ రాయల చక్రపాణి, చిక్కా సత్యం, భద్రయ్య మరియు యితర పదిమంది రైతుల వ్యవసాయ పరికరాలు, నాగండ్లు ఎత్తుకపోయి వ్యవసాయ పనులను ఆటంకపర్చుచున్నారు. వంగేటి రంగయ్య అనురైతు నాగండ్లను విరగగొట్టినారు. వీరి యొక్క అక్రమ గుండా చర్యలనే గ్రామప్రజలు భీతాహము చెందుచున్నారు. వీరి చర్యలను వెంటనే అరికట్టి గ్రామంలో శాంతి భద్రతలు కాపాడవలయునని 6వ తేదీన మానుకోటకు శ్రీ హోంశాఖా మాత్యులు కె. వి. రంగారెడ్డిగారు దయచేసిన సందర్భమున గ్రామ ప్రజలు విజ్ఞాపన చేసినారు.

(స్వ. వి.)

రాష్ట్రాలలో గిడ్డంగుల స్థాపన

జాతీయ సంస్థ ఆర్థిక సహాయం

న్యూఢిల్లీ, సెప్టెం 12

రాష్ట్ర గిడ్డంగుల సంస్థలను నెలకొల్పేందుకుగాను జాతీయ సహకార అభివృద్ధి, గిడ్డంగి సంస్థ రాష్ట్రానికి 5 లక్షల రూపాయలూ, ఒరిస్సాకు రెండున్నర లక్షల రూపాయలనూ మంజూరు చేసింది.

నిన్నను యిక్కడ జరిగిన యీ సంస్థ కార్యనిర్వాహక వర్గ సమావేశంలో జరిగిన నిర్ణయాలలో [illegible] ఒకటి.

1957—58వ సంవత్సరంలో బీహారు, పశ్చిమ బెంగాలు, ఉత్తర ప్రదేశ్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో సహకార సంఘాల అభివృద్ధి, విస్తరణలకు గాను యీ సంస్థ 30 లక్షల రూపాయల మొత్తాన్ని సబ్సిడీలుగానూ, అప్పులుగానూ మంజూరు చేసింది

విద్యుచ్ఛక్తిశాఖ కార్మికులకుబ్యాలెట్

తా మేయూనియన్‌ను కోరుకుంటున్నారో తెల్పుడానికి మంత్రిసలహా

హైద్రాబాద్, సెప్టెం 13

రాష్ట్రంలో చిన్న చెరువుల మరమ్మతులను చేపట్టుటకు వీలుగా 2.35 కోట్ల విలువగల మైనర్ ఇరిగేషన్ పథకాలను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం యీయేటి కార్యక్రమంలో చేర్చడానికి గాను కేంద్రానికి పంపించినట్లు నేడు రాష్ట్ర విద్యుచ్ఛక్తి సీటిపారుదల శాఖల మంత్రి శ్రీ జె—వి. నరసింగరావు విలేఖరులకు చెప్పారు. బహుళార్థ ప్రభుత్వం 75 శాతంవరకూ ఋణం గాను మిగిలిన 25 శాతంలో సగం కేంద్రం సగం రాష్ట్ర ప్రభుత్వమూ భరించే పద్ధతిని గ్రాంటుగాను ఒకకోటి రూపాయలు మంజూరు చేయవచ్చునని ఆయనఅన్నారు.

గరివిడి గనులకు విద్యుచ్ఛక్తిసప్లయి నిమిత్తం వలసిన 50 లక్షల విదేశ ద్రవ్యాన్ని సమకూర్చ వలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతున్నదనీ పైగా యీ సహాయం లభిస్తే విదేశీ ద్రవ్యమే 50 లక్షల వరకూ ఆర్జించే అవకాశం ఉన్నదనీ తెలియజరిచాము. కావున కేంద్రం ఈ కోర్కెను ఆమోదించ వచ్చునని కూడా శ్రీ జె. వి— నరసింగరావు తెలిపారు.

లక్షకిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి అవకాశం కాగల మాచ్‌ఖండ్ నదిమీది పీలేరుహైడల్ ప్రాజెక్టును చెందిన 6 కోట్ల అంచనాను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపుతుందనీ పీలేరు ప్రాజెక్టువల్ల రాష్ట్రానికి చవుకలో విద్యుచ్ఛక్తి అధిక పన్నులనీ యీ ప్రాజెక్టుద్వారా లభించే విద్యుచ్ఛక్తి ధరకూడా [illegible] లో వాట్టు 1 రు— 600 మాత్రమే ఉంటుందనీ కాగా యీ పథకాన్ని రెండో ప్రణాళికలో చేర్చాలనీ రాష్ట్రం కేంద్రానికి సూచించిందని అయన అన్నారు—

శ్రీ జె. వి. కర్యటన

విద్యుచ్ఛక్తి, నీటిపారుదల [illegible] శ్రీ జె—వి నరసింగరావు సెప్టెంబరు 22న బయలుదేరి తూర్పు గోదావరిజిల్లా పర్యటనకు వెళ్లుతారు. మరునాడాయన భద్రాచలం పి—డబ్ల్యు—డి వర్కుషాపులను గోదావరి ఆనకట్టను, వరదకట్టలను పరిశీలించి లాంచీలో బొబ్బర్లంక మీదుగా అమలాపురానికి కారులోవెళ్ళి పేరవరం పంపింగ్ స్కీమునుకూడా దర్శిస్తారు- 24వ తేదీ ఉదయం అయన గన్నవరం, అక్విడెక్టును చూసివచ్చి అమలాపురంలో ప్రజా ప్రతినిధులను డ్యాంక్ హాలులో కలుస్తారు. యానాంలో వరద బాధిత ప్రాంతాలను పరిశీలించి రాత్రికాయన కాకినాడలో పౌరసన్మానాన్ని స్వీకరించగలరు. మరునాడక్కడ జిల్లా మార్కెటింగ్ సహకార ఫెడరేషన్‌కు ప్రారంభోత్సవం జరిపి సామల్కోట విజయవాడల మీదుగా 26వ తేదీకి హైద్రాబాదు వస్తారు-

త్రైపాక్షిక చర్చలు

ఒక పరిశ్రమకు ఒకే ట్రేడ్ యూనియన్ అనే సిద్ధాంతాన్ని గురించి విద్యుచ్ఛక్తిశాఖ కార్మికుల సమస్యలను పరిశీలించేందుకు విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ జె—వి నరసింగరావు గరివిలోనేడు మజ్దూర్ సంఘం, ఐ—ఎన్—టి—యు—సి లేబర్ కమీషనర్ల సమావేశం జరిగింది. మజ్దూర్ సంఘం తరపున కె. సోమయాజులు, గోవిందాచారి, ఐ—ఎన్—టి—యు—సి తరపున జి. వెంకటస్వామి (ఎం—ఎల్—ఏ) హాజరయ్యారు.

రామగుండం, నిజామాబాద్ ధర్మల్ పవర్ స్టేషన్లలోని కార్మికులతోపాటు తెలంగాణ అంతటాఉన్న విద్యుచ్ఛక్తి కార్మికులు ఏ యూనియన్‌ను కోరుతున్నారో తేల్చడానికి రహస్య బ్యాలెట్ ఏర్పాటు కావాలని ఒక వర్గమూ, మూడు నెలల తర్వాత ఒక్క హైద్రాబాదులోని కార్మికుల రహస్య బ్యాలెట్ ఏర్పాటు చేయాలని మరో వర్గమూ సూచించినట్లు తెలుస్తున్నది. పూర్తి వివరాలన్నీ చర్చించారు. [illegible] మంత్రి శ్రీ జె—వి సలహా ఇచ్చారు.

మజ్దూర్ సంఘం [illegible] ఐ—ఎన్—టి—యు—సి [illegible] రెండు సంవత్సరాలుగా తమ కార్యవర్గ రిటర్న్‌లు పంపలేదట అందువల్ల ఏ యూనియన్ పరిస్థితి ఏమిటో ఎవరికీ తెలియదు.

సర్వార్ శ్రీ జె—వి నరసింగరావు విలేఖరులతో మాట్లాడుతూ ఒకే పరిశ్రమకు ఒకే యూనియన్ సిద్ధాంతం పై రాష్ట్ర ప్రభుత్వాభిప్రాయం కేంద్రానికి తెలుపబడ్డాయన్నారు. ఈ విషయంలో ఒకనిర్దిష్టఅభిప్రాయం ఏర్పాటు కాలేదనీ ఐ—ఎన్—టి—యు—సి కి విద్యుచ్ఛక్తిశాఖ ఒక గదినికేటాయించడంలో ఏమి అక్రమంలేదని తాను పలువురు నాయకులను విచారించగా తెలిపారనీ వివరించారు. (ఎ—ఎన్—ఎస్)

విదేశాలకు పంపబడే కలకండ

ఎగైన్ ఎన్నుకోట్

న్యూఢిల్లీ, సెప్టెం 12

దేశంనుంచి ఎగుమతిఅయ్యే కలకండకు కూడా ఎక్సైజు పన్ను రిబేట్ ఇవ్వాలని భారతప్రభుత్వం నిశ్చయించిందని ఈవాళ ఒక అధికార ప్రకటన జరిగింది.

ఇప్పటికి రెడిమేడ్‌దుస్తులు, గుడారాలు, చక్కెర సరుకులు, బిస్కట్లు, సూటుసంచులు, గొడుగు గుడ్డలు, తలగడా గలీబులు, టేబిల్ గుడ్డలకు ఈ రిబేట్ లభిస్తాంది.

కలకండ విదేశాలకు ఎగుమతిచేయదలుచుకున్న ఉత్పత్తిదార్లు ఈ ప్రయోజనం పొందాలంటే తమ ఫ్యాక్టరీ ఎవరి అజమాయిషీలో ఉందో ఆ సెంట్రల్ ఎక్సైజు కలెక్టరును కలుసుకోవాలి

20 వేల ప్రభుత్వోద్యోగులకు హిందీ శిక్షణ

13 క్రొత్త కేంద్రాల స్థాపన

న్యూఢిల్లీ, సెప్టెం 12

హిందీభాష తెలియనిప్రభుత్వోద్యోగులకు హిందీని బోధించడానికి కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యాన నిర్వహించబడుతున్న వివిధ తరగతుల ద్వారా 20,000 మంది ప్రభుత్వోద్యోగులు హిందీని అభ్యసిస్తున్నారు.

ప్రభుత్వోద్యోగులకు హిందీ శిక్షణ పథకాన్ని 1952 జులైలో కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ ప్రారంభించింది. 1955 సెప్టెంబరులో దేశీయ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఈ పథకం నిర్వహణ బాధ్యతలను స్వీకరించింది. 1958 నాటికి 50,000 మంది కేంద్ర ప్రభుత్వోద్యోగులు ఈ పథకం క్రింద శిక్షణ పొందగలరు.

36 కేంద్రాలు

ఈ క్రింది 36 నగరాలలో హిందీ శిక్షణ తరగతులు కేంద్ర ప్రభుత్వోద్యోగులకుగాను నిర్వహించబడుతున్నాయి. ఢిల్లీ, బొంబాయి, మద్రాసు, బెంగుళూరు, కలకత్తా, సిమ్లా త్రివేంద్రం, అహమ్మదాబాద్, బరోడా పూనా, హైద్రాబాద్, షిల్లాంగ్, భువనేశ్వర్, కటక్, హిరాకుడ్ కాలనీ, నాగపూర్, డెహ్రాడూన్, అహమ్మద్ నగర్, అలహాబాద్, ఆవడి, కొచ్చిన్, కోయంబత్తూరు. దియోలాలి, ధన్‌బాద్, గౌహతి, ఇషాపూర్, జబల్‌పూర్, కాన్‌పూర్, కంకినారా, నాసిక్, పానగర్, పాట్నా, పుల్గాన్, రాంచీ, విశాఖపట్టణం, వాల్తేరు.

1957 సెప్టెంబర్—అక్టోబరులలోయీ క్రింది 13 కేంద్రాలలోను హిందీ తరగతులు ప్రారంభించబడతాయి. ఆగ్రా, అంబాలా, అసన్‌సోల్, చియోకీ, కాన్పూర్, జైపూర్, లక్నో, మదురై, మీరట్, రాజకోట్, పాకూర్ బస్తీ, తిరుచిరాపల్లి, వెల్లింగ్టన్.

మూడు కోర్సులు

ప్రస్తుతానికి మూడు కోర్సులు, ఒక్కొక్కటి తొమ్మిదేసి నెలలపాటు నిర్వహించబడుతున్నాయి. బోధనా భాష ఆంగ్లం. ఈ కోర్సులపేర్లు: ప్రబోధ్, ప్రవీణ్, ప్రాగ్య.

ప్రాథమికకోర్సు అయిన ప్రబోధ్ దక్షిణ భారతీయ భాష లేక ఆంగ్లం మాట్లాడే ఉద్యోగులకు ఏర్పాటుచేయబడింది ప్రవీణ్, మరాఠీ, గుజరాతీ, బెంగాలీ, ఉస్మానియా [illegible] వాటికి పోలినభాష మాతృభాషగా గలవారికి. ప్రాగ్య (మెట్రిక్యులేషను ప్రమాణం) పంజాబీ, ఉర్దూ, కాశ్మీరీ, సింధీ, పుష్టు లేక వాటికిపోలిన యితర భాషలు మాతృభాషగా గలవారికి.

ఆఫీసు కార్యాకలాపాలకు సంబంధించిన వ్రాతకోతలు మొదలైనవి హిందీలో నిర్వహించడానికి శిక్షణ యిచ్చేకోర్సు 1961 లో ప్రవేశ పెట్టబడుతుంది.

నగదు బహుమతులు

హిందీ అభ్యసించడానికి ఉద్యోగులను ప్రోత్సహించేనిమిత్తం పై పరీక్షలలో ఉత్తీర్ణులయిన ఉద్యోగులకు ఈ క్రింది అర్హతల మేరకు బహుమతులను ప్రభుత్వం యిస్తున్నది.

తొలిబహుమతి 300 రూపాయలు, 10 రెండవ బహుమతుల వరకూ ఒక్కొక్కదానికి 200 రూపాయల చొప్పున, 20 మూడవ బహుమతుల వరకూ ఒక్కొక్కదానికి 100 రూపాయల చొప్పున, 70 నాలుగవ బహుమతుల వరకూ ఒక్కొక్కదానికి 50 రూపాయల చొప్పున.

పరీక్షలు

ప్రాజ్ఞ, ప్రవీణ్, ప్రబోధ్ లలో పరీక్షలు ప్రతిసంవత్సరం ఫిబ్రవరి, మే ఆగస్టు, నవంబర్లలో నిర్వహించబడుతాయి. కేంద్ర దేశీయ మంత్రిత్వశాఖ తరగతులను నిర్వహిస్తున్న కేంద్ర

36 గంటల్లోజరిగిన నియామకం

కేంద్ర రక్షణశాఖ అడిషనల్ సెక్రటరిపై ప్రశ్నోత్తరాలు

న్యూఢిల్లీ, సెప్టెం 12

రక్షణ శాఖలో ఒకవ్యక్తిని అడిషనల్ సెక్రటరీగా 36 గంటల వ్యవధిలోనే నియమించిన విషయం నిజమేనని ఈవేళ లోకసభ ప్రశ్నోత్తరాల సమయంలో డిప్యూటీ రక్షణ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య అంగీకరించారు.

ఈ నియామకాన్ని ఆర్థికశాఖ అంగీకరించగా రక్షణశాఖ, హోంశాఖల మంత్రులు ప్రధానితో కూడిన నియామకసంఘం ధ్రువపరచినందున ఆ నియామకంలో అక్రమమేమీలేదనీ ఈ నియమింపబడిన వ్యక్తి చాలా సీనియర్ ఆఫీసర్ కాబట్టి ఎవరినో అణగదొక్కి ఆయనకు ప్రాధాన్యం కల్పింపబడడం అనే సమస్య యేర్పడలేదనీ ఆర్థికమంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి వివరించారు.

ఈ అధికారి ఇదివరకు ఉన్న ఉద్యోగంలో రావలసినంత గరిష్ఠ జీతాన్ని పొందాడు. ఒకవేళ ఒకటవ తరగతి ఎకౌంటెంట్ జనరల్ అయితే 2750 రూపాయలు లభించేవి. ఇప్పుడు అడిషనల్ సెక్రటరీగా వేయబడినందున ఆయన జీతం రు. 3500 లు.

1953-54 లో జీపుకార్ల వ్యవహారాన్ని గురించి విచారణ సలిపి వాటి కొనుబడి సక్రమంగా ఉన్నదని నివేదిక సమర్పించిన అధికారి కూడా ఈయనే.

బ్రతికున్నవాళ్ళ పేర్లతో ఏవీ ఉండరాదు

సుప్రీం సోవియట్ ప్రెసిడియం అభినూతన నిర్ణయం

మాస్కో, సెప్టెం 12

ఇప్పుడు సోవియట్ రష్యాలో బ్రతికిఉన్న నాయకుల పేర్లతో పిలువబడే వీధులకు, నగరాలకు, నౌకలు మున్నగు వాటికి ఆ పేర్లను మార్చివేయాలని బుధవారంనాడు సుప్రీం సోవియట్ ప్రెసిడియం నిర్ణయించింది.

లెనిన్ సంప్రదాయానికి ప్రతికూలంగా ఉన్న ఒక అలవాటును రద్దుపరచడానికే ఈ నిర్ణయం ఉద్దేశించబడిందట.

ఏదైనా ప్రత్యేక విషయాలలో ముఖ్యంగా వర్కర్లు ఆ పేరు ఉంచాలని కోరినప్పుడు మార్చకూడదు. ఆ సందర్భంలో [illegible] కూడా టాన్ వ్రాస్తూ [illegible] తున్నది.

లెనిన్ బ్రతికి [illegible] వారికి లెనిన్ పేరు లేదనీ ఆయన మృతి తర్వాతనే పెట్రోగ్రాడ్‌ను లెనిన్ గ్రాడ్‌గా మార్చారనీ తెలుపబడుతున్నది—

ములలో అజ్మీర్‌లోని సెకండరీవిద్యా సంఘం ఆధ్వర్యాన నిర్వహించబడుతున్నాయి. ఈ పరీక్షలలో ఉద్యోగులు త్వరలోఉత్తీర్ణులుకావాలనేది ప్రభుత్వ లక్ష్యం కాబట్టి ఉద్యోగులు తరగతులకు హాజరు కాకుండానే పరీక్షలకు కూర్చోవచ్చును.

ఈ మూడు కోర్సులకు ఒక్కొక్కదానికి తలకు 21 రూపాయలువ్యయం కాగలవు ఈ పథకం ప్రారంభించినప్పటినుంచీ 3.25 లక్షల రూపాయలు ఖర్చులయాయి. ఈ మొత్తంలో 2.72 లక్షల రూపాయలను కేంద్ర దేశీయ వ్యవహారాల మంత్రిత్వశాఖ 1956—57 లో ఖర్చు పెట్టింది. హిందీ అధ్యాపకులు 150మంది వున్నారు. వారి క్రింద అసిస్టెంటుసూపర్వైజర్లున్నారు. న్యూఢిల్లీ, ప్రధాన కార్యాలయంగా వున్న ఒక సూపర్వైజరు ఈ పథకం యొక్క సాంకేతిక వ్యవహారాలను అజ్మాయిషీ చేస్తున్నారు.

సిరియా ప్రభుత్వాన్ని కూలద్రోయ కుట్రలు

టర్కీలో పోటీ ప్రభుత్వం స్థాపింప బడినదట

లండన్, సెప్టెం 12

సిరియాలో ప్రస్తుతంగల ప్రభుత్వాన్ని కూలద్రోయడానికై టర్కీలో పోటీ ప్రభుత్వ మొకటి ఏర్పరచబడినదని ఇస్తాంబుల్‌లోని న్యూస్ క్రానికల్ కరస్పాండెంట్ తెలుపుచున్నాడు.

ఈ సందర్భంలో సిరియా మాజీ ప్రధాని హుసేన్ బరాజీ పూర్వ విదేశాంగమంత్రి మికెల్ ఇల్యాన్ ఈ గ్రూపు నాయకులట. ఇంకా రోమ్‌లోని సిరియా ప్రభుత్వపు పూర్వ సైనిక అటాచీ కల్నల్ ఇబ్రాహీం హుసేనిగూడా ఈ గ్రూపులో చేరాడని చెప్పబడుచున్నది

పటాస్కర్ నివేదిక

ప్రస్తుతం ఎట్టి అంశాల వెల్లడించ వీలులేదని శ్రీ దాతార్

న్యూఢిల్లీ, సెప్టెం 12

దేశీయ వ్యవహారాల మంత్రాంగంలోని మంత్రి బి- ఎస్- దాతార్ నేడు లోకసభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఆంధ్రప్రదేశ్, మద్రాస్ రాష్ట్రాల సరిహద్దు వివాదాలగూర్చి పటాస్కర్ నివేదికలోని ఏ అంశాలయినా ప్రస్తుత స్థాయిలో వెల్లడించుటకు వీలులేదని అన్నారు

బి—ఎస్ మూర్తి ఉభయ రాష్ట్రాల సరిహద్దు వివాదాల సందర్భంగా పటాస్కర్ నివేదికనుగూర్చి ప్రశ్నించగా పై విధంగాజవాబిచ్చారు. పటాస్కర్ నివేదిక దృష్ట్యా ఈ రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు ఒక ఒప్పందానికి రానడానికి ఇంకా వీలున్నదా? అని ప్రొఫెసర్ రంగా అడుగగా శ్రీ దాతార్ సరిహద్దు వివాదాలగూర్చి ఒక ఒప్పందానికి రావడానికిఆరాష్ట్రాలకు ఎప్పటికీ అవకాశం ఉండనేఉన్నదన్నారు.

కుందుర్గు బ్లాక్ ప్లానింగ్ డెవలప్‌మెంటు కమిటీ

సభ్యుల వివరాలు

మహబూబ్‌నగర్, సెప్టెం 12

మహబూబునగరం జిల్లాలోనిపాడ్‌నగరు తాలూకా కుందుర్గుఎన్.ఇ.ఎస్. బ్లాక్ ప్లానింగ్ మరియు డెవలప్‌మెంటు కమిటీ ఈమధ్య ఏర్పరచబడినది. దాని వివరాలు ఈ విధంగా ఉన్నాయి:—

చైర్‌మన్ మహబూబ్‌నగరం డిప్యూటీ కలక్టర్ వైస్ చైర్‌మన్ వరవర నరసింగరావు బి.ఎ. సర్‌ప

రేడియో

హైద్రాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)
14 సెప్టెంబరు శనివారం

ఉ॥ 6–50 సుప్రభాత్ (భ), కార్యక్రమ వివరణ 7–00 తె–వా, 7–15 పి. శుద్ధస్వామి: వయొలిన్, 7–45 క–వా, 8–10ఆం–వా, 8–20హిం–వా 8–30 హెచ్. నారాయణా చా భ: భజన్, 8–45 సుగమ్ సంగీత్ (ఎ–భ), 9–00 ప్రసార సమాప్తి.

మ॥ 12–30 ఫిల్మ్‌గానే (భ), 12–50 మ–వా, 1–00 వనితావాణి (విజయవాడనుండి రిలే), 1–30 ఫిల్మ్‌గీతాలు (భ), 1–50 తె–వా, 2–00 ప్రసార సమాప్తి.

సా॥ 4–00 బాలానందం రారండి. పిల్లల్లారా వాటిక, చీమ, పావురం పాటకథ, చెప్పుకోండి చూద్దాం, మీ పరపరలు, 4–30 ప్రసార సమాప్తి.

5–30 ఎమ్ స టే శ న్: గోటు వాద్య, 5–45 కర్ణాటక సంగీతపాఠం, 6–00 స్థానిక ప్ర క ట న లు, 6–05 ప్రాంతీయ వార్తలు, 6–15 గ్రామసీమ విశేషాలేమిటి? సంప్రదాయ కీర్తన, అంబల్‌చర్యా ప్రసంగము నారాయణ శతకం కావ్యపఠనం, 7–00 తె–వా, 7–15 గ్రామసీమ పురందరదాస్ కీర్తనలు గోష్ఠిగానం, 7–30 లోకభ్రమణము సమీక్ష (విజయవాడనుండి రిలే) 7–45 ఎ. కె. తెలువరాజ్, ఎ. కె. ఛాయాదేవి: గీతావళి, 8–00 సైన్స్ రివ్యూ (ఆంగ్లములో), 8–15 సంస్కృత్ సాహిత్యకే బుతువర్ణన్ కాళిదాస్ కే సర్గ సువర్ణన్ పరిసంగము (హిందీ) చంద్రదేవ్ శర్మ, 8–30 రేడియో న్యూస్ రిల్, 8–40 వాద్య బృందం (భ), 8–45 ఆధునిక హిందీసాహితంకే నిర్మాతా; జయశంకర్ ప్రసాద్–ప్రసంగము (హిందీ) వి. రామమూర్తి, 9–00 ఆం–వా, 9–15 ఉ–వా, 9–30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీ నుండి రిలే), 11–00 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6–30 సుభోదయం 6–35 ప్రసార విశేషాలు 6–40 భక్తి రంజని (ఎ.భ). 7–00 తె–వా, 7–15 బొమ్మరిల్లు రారండి రారండి తపాల సంచి అమ్మలు నాన్నలు నాటిక తాతయ్య కబుర్లు మనకొక పాట చిలుక పలుకులు సెలవు 8–00 ఆం–వా, 8–15 హిం–వా, 8–30 ప్రసార సమాప్తి.

మ॥ 1–00 వనితావాణి: పురోగతి: పరిమిత కుటుంబము ప్రసంగము అల్లాడి అన్నపూర్ణ చెల్లని దమ్మిడీ రూపకము భాద్రపద బాధలు ఉపాగానం మాటా మంతీ 1–30 శాస్త్రీయ సంగీత్ (భ), 1–40 హిం–వా, 1–50 తె–వా, 2–00 ప్రసార సమాప్తి.

సా॥ 5–30 బెజవాడవినాయకరావు చౌదరి 6–00 స్థానిక ప్రకటనలు, 6–05 ప్రాంతీయ వార్తలు 6–15 గ్రామస్థుల కార్యక్రమము సుగ్రీవ విజయం యక్షగానం 7–00 తె–వా, 7–15 గ్రామస్థుల కార్యక్రమము సుగ్రీవ విజయం యక్షగానం 7–30 లోక భ్రమణము సమీక్ష టి. వి. ఎస్. చలపతిరావు 7–45 ఫిల్మ్ గీతాలు (భ) 8–00 బెజవాడ వినాయకరావుచౌదరి 8–30 రేడియో న్యూస్ రిల్ 8–40 సుగమ సంగీతం (భ). 9–00 ఆం–వా, 9–15 రాగ ప్రస్తారము: వయొలిన్ ఎ. ఐ. ఆర్. వాద్య బృందము సహా 9–30 అఖిలభారత సంగీత కార్యక్రమము ఒరిస్సా ప్రాంతపు సంగీతము (ఢిల్లీనుండి రిలే) 11–00 ప్రసార సమాప్తి.

స్థానిక స్వపరిపాలనా సంస్థ సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెం 12

భారత ప్రభుత్వం తలపెట్టిన మురికిపేటల నిర్మూలన పథకాన్ని పరిశీలించేందుకుగాను స్థానిక స్వపరిపాలనా కేంద్ర సంస్థ యీ నెల 26, 27 వ తేదీలలో శ్రీనగర్‌లో సమావేశమవుతోంది. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు యీ పథకాలకు సూచించిన సవరణలను గురించి యీ సమావేశంలో చర్చలు సాగుతాయి.

బి. ఏ. యు. పి. ఝాన్సీ వారి (L. No. 1/SC/P.)

ఆయుర్వేద ఇంజక్షనులు

స్పెషల్ నాయి; మలేరియా జ్వరమునకు బాగా పనిచేయును.
శీఘ్రయిత; దీర్ఘ జ్వరములకు.
గంధక; సమస్త చర్మవ్యాధులకు. [illegible]
[illegible]: అమ్మాతిసార, రక్తాతిసారములకు.
శూలారిస్; శూల నొప్పులు.
చందనం: సమస్త వాతరోగములకు.

వలయువారు: వెంకటరమణ మెడికల్ హాల్
పార్కురోడ్, విజయవాడ. 1..
స్టాకిస్టులు: వెంకటేశ్వర స్టోర్సు
మహేందర్‌కర్ వద్ద. గౌలిగూడ, హైద్రాబాద్.

సెంట్రల్ రైల్వేలో మీటర్‌గేజ్ వాగన్లు సిద్ధం

సికింద్రాబాద్ రైల్వే డివిజన్‌లో వస్తువుల రవాణాకు- ప్రత్యేకించి సెంట్రల్ రైల్వేలో ఏ ప్రదేశాలకైతే వస్తువుల రవాణాకు సంబంధించి ఎట్టి నిబంధనలు గాని, ఆపరేషన్ కోటాల పద్ధతి గాని లేదా అట్టి ప్రదేశాలకు— పుష్కలంగా మీటర్‌గేజ్ వాగన్లు లభించగలవని వాణిజ్య వర్గాలకు తెలియజేయటానికి సెంట్రల్ రైల్వే అధికారులు ఎంతో సంతోషిస్తున్నారు.

ప్రతిరోజు సగటున 350 నుంచి 380 వాగన్లవరకు లోడింగ్ కెపాసిటీ ఉండగా నిర్బంధరహితమైన గమ్యస్థానాలకు ఇప్పటి వాగన్ ఇండెంట్లు మొత్తం 250. ఈ ఇండెంట్లు ఒక రోజు లోడింగ్ సామర్థ్యం కన్న తక్కువ. అందువలన వాగన్లు ఖాళీగా పడి ఉన్నవి.

నిర్బంధాలు లేని గమ్య స్థానాలకు, మీటర్‌గేజ్ సెక్షన్ మీద సులువుగా అన్ని ఇండెంట్లను సెంట్రల్ రైల్వే అధికారులు స్వీకరిస్తున్నారు. వాగన్లు కోరేవారు తమకు కావలసిన వాగన్లను సాధ్యమైనంత త్వరగా రిజిష్టర్ చేసుకొనడంద్వారా రైల్వే అధికారులతో సహకరించి, సెంట్రల్ రైల్వేలో సులువుగా లభ్యమయ్యే వాగన్ల సౌకర్యాలను పూర్తిగా వినియోగించుకోవలసిందిగా కోరుచున్నారు.

—: సెంట్రల్ రైల్వేచే జారీచేయబడినది :-

ఆంధ్రప్రదేశ్ షాపు ఎంప్లాయిస్ ఫెడరేషన్

ప్రతినిధుల మహాసభ

హైద్రాబాద్, సెప్టెంబర్ 12

15 సెప్టెంబర్ 1957 ఆదివారము రోజున సికింద్రాబాద్ రామ్‌గోపాల్ పేటలోని క్లాత్ మర్చెంట్సు అసోసియేషన్ హాలులోఉదయం గం॥ 8–30ల నుండి గం॥ 1 ల వరకు ఆంధ్ర ప్రదేశ్ షాపు ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కన్వీనర్ కమిటిచే ఏర్పాటు చేయబడిన ప్రతినిధుల మహాసభ శ్రీ వల్లూరి ఆంజనేయులు (ఆంధ్ర ప్రదేశ్ షాపుఎంప్లాయిస్ ఫెడరేషన్, అధ్యక్షులు)గారి అధ్యక్షతన జరుగును. (ఉదయము గం॥ 8–30 నుండి మధ్యాహ్నము 12 గంటల వరకు) పతాక వందనం, శ్రీ పి. వాసుదేవు (ఆంధ్రప్రదేశ్ షాపు ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి) గారిచే. స్వాగతోపన్యాసము శ్రీకంకర్ల పెంటయ్య (సికింద్రాబాదు గుమాస్తాల సంఘము అధ్యక్షులు) గారిచే. ప్రారంభోపన్యాసము గౌ. శ్రీ వి.వి. రాజు (స్లానింగు డెవలపుమెంట్ శాఖలమంత్రి ఆంధ్రప్రదేశ్) గారిచే. అధ్యక్షోపన్యాసం శ్రీవల్లూరి ఆంజనేయులు(ఆంధ్ర ప్రదేశ్ షాపు ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు) గారిచే. సందేశములు. ఉపన్యాసకులు: శ్రీ వాసుదేవ నాయక్ ఎం.ఎల్.ఏ. (అధ్యక్షులుహైద్రాబాదు జిల్లా కాంగ్రెస్ కమిటీ). శ్రీ బి. వి. గురుమూర్తి ఎం. ఎల్. ఏ. (సికింద్రాబాదు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు) శ్రీజూలూరి వీరేశలింగంగుప్త (ఆంధ్ర ప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ లేక్స్ సైల్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి). శ్రీకొత్తూరు సీతయ్య గుప్త ఎం.ఎల్.ఏ. (హైద్రాబాద్ గ్రేన్ మర్చెంట్స్ అసోసియేషన్ ప్ర॥కార్యదర్శి)విషయనిర్ణయసభ (మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం 3 గంటల వరకు), ప్రతినిధుల సమావేశము (సాయంత్రము 3 గంటలనుండి 5 గంటల వరకు). బహిరంగసభ సాయంత్రము 6 గంటలకు, అధ్యక్షులు(శ్రీకంకర్ల పెంటయ్య (సికింద్రాబాదు గుమాస్తాల సంఘము అధ్యక్షులు). ఉపన్యాసకులు. గౌ. శ్రీ డి. సంజీవయ్య (కార్మిక మంత్రి ఆంధ్రప్రదేశ్), శ్రీ రావినారాయణరెడ్డి (ప్రతిపక్ష ఉపనాయకులు ఆంధ్రప్రదేశ్ శాసన సభ), శ్రీరత్న సభాపతి (ఎం.ఎల్.ఏ. సోషలిస్టుపార్టీ), శ్రీఆర్. కోటేశ్వర్ రావు ముల్దూరు సభ అధ్యక్షులు జడ్ [illegible] శ్రీ బి. శేషయ్య (అనకాపల్లి షాపు ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి). శ్రీ మహేంద్రశాస్త్రి (హైద్రాబాదు గుమాస్తాల సంఘము అధ్యక్షులు), శ్రీ పి. వాసుదేవు (ఆంధ్ర ప్రదేశ్ షాపు ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి).

పులిని చంపితే బహుమతి

హైద్రాబాద్, సెప్టెం 12

అదిలాబాదు జిల్లా, మంచిర్యాల డివిజన్ జిన్నారం రేంజిలోని చింతపల్లి, ఉడుంపూరు, మామడపల్లి గ్రామాల పరిసరాల్లో ఒక పులి మనుష్యులను చంపుతున్నట్లు, తత్కారణంగా ఇద్దరు వ్యక్తులు చనిపోయినట్లు, ఐదుగాయపడినట్లు వార్తలు వచ్చినవి. ఈ పులిని చంపిన వారికి రు. 25 లు బహుమానం ఇవ్వబడుతుంది. అయితే, చంపిన తేదీనుండి మూడు నెలల్లోగా తత్పరిసర ప్రాంతాల్లో ఎవరికీ పులి మరణం సంభవించకూడదు. అంతే కాక పులిని చంపినట్లు నిదర్శనంగా దాని చర్మము చూపించాలి. పులి చర్మము ప్రభుత్వ సొత్తుగా పరిగణింపబడుతుంది.

రేవు కలాసీల సమ్మె విరమణ

హైద్రాబాద్, సెప్టెం 12

విశాఖపట్టణం రేవులో మాంగనీస్ ఖనిజమును ఎక్కించే రేవు కలాసీలు జరుపుచున్న పదిరోజుల సమ్మె విరమింపబడినది.

ప్రణాళిక విజయానికి త్యాగాలు చేయండి

ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు పన్నులు చెల్లిస్తూ సేవింగ్స్ పథకాలకు పెట్టుబడి పెట్టాలి

ప్రజలకు మందుముల విజ్ఞప్తి

అనంతపురం, సెప్టెం 12

ద్వితీయ పంచవర్ష ప్రణాళికను జయప్రదంగా అమలు జరపడానికి ఎక్కువ త్యాగాలను చేయవలసిందిగా కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ మందుముల నర్సింగరావు నేడిక్కడ తనకు అనంతపురం మునిసిపల్ కౌన్సిల్ సమర్పించిన పౌరసన్మాన పత్రానికి సమాధానమిస్తూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రజలు సకాలంలో తమ పన్నుల్ని చెల్లించి అదనపు డబ్బును చిన్న మొత్తాల పొదుపు పథకాలకు పెట్టుబడి పెట్టి ప్రణాళిక అమలు జరిగేటట్లు చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర, తెలంగాణ ప్రజలలో ఎట్టి విభేదాలు లేకుండా ఐక్యం కావాలని మంత్రి అన్నారు. కలతలు, వైషమ్యాలను విరమించుకొని దేశాభ్యున్నతికి కృషి చేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మునిసిపల్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ సుబ్బయ్య శెట్టి సన్మానపత్రం చదివారు.

ఇంజనీర్లకు ఉజ్వల భవిష్యత్తు

మంత్రి శ్రీ నర్సింగరావు నిన్న ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం చేస్తూ సహజ సంపదలు మిక్కుటంగాగల ఆంధ్ర ప్రదేశ్‌లో ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులకు ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు.

ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు కష్టించి పనిచేసి నూతన ఆంధ్రప్రదేశ్ సర్వతో ముఖాభివృద్ధికి దోహదం చేయాలన్నారు. ఏదీవ్యర్థం కాకుండా చూస్తూ ఆర్థికాభ్యున్నతికి కృషి చేయాలి. మంత్రులు ఎల్లప్పుడూ తమ క్రింది ఉద్యోగులపై అధారపడతారని మంత్రి అంగీకరించారు. తమపై ఉంచిన విశ్వాసాన్ని పరిపోషించుకొని ప్రజావాంఛితాల్ని నెరవేర్చడం ఈ క్రింది ఉద్యోగుల ధర్మం. ఇంతకు ముందు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ నరేశన్ మంత్రిని ఆహ్వానించారు.

సంగరేణి గనుల్లో బొగ్గు ఉత్పత్తి

హైద్రాబాద్, సెప్టెంబర్ 12

1957 ఆగస్టులో సింగరేణి గ్రూపు గనులందు 165692 టన్నుల బొగ్గు ఉత్పత్తి అయినది. గత సంవత్సరపు ఈ మాసంలో అయిన ఉత్పత్తి 136329 టన్నులేను.

1957 సంవత్సరంలో ఆగస్టు 31 వరకు అయిన ఉత్పత్తి 12.17 లక్షల టన్నులు గత సంవత్సరపు 8 నెలల్లో అయిన ఉత్పత్తి 10.50 లక్షల టన్నులు.

హిందూ విద్యార్థులకు బైబిల్ బోధ

విశాఖపట్టణం సి. ఎస్. ఎమ్. హైస్కూలు విద్యార్థుల నిరసన

హైద్రాబాద్, సెప్టెంబర్ 12

విశాఖపట్టణం సి. ఎస్. ఎమ్. హైస్కూలు విద్యార్థులు బైబిలును హిందూ విద్యార్థులకు గూడా బోధిస్తుండటానికి నిరసనగా కొంత కాలంపాటు తమ తరగతులకు హాజరు కాలేదు. హెడ్మాస్టరు ఈ విషయాన్ని ఆలోచించుటకు వాగ్దానమిచ్చినమీదట విద్యార్థులు తిరిగి తరగతులలోనికి వెళ్ళారు.

కార్మిక వివాదాలు

హైద్రాబాద్, సెప్టెంబర్ 12

లేబరు కమిషనర్ జారీచేసిన జూలై నెలవారి కార్మిక వార్తల నివేదిక ప్రకారం 1957 జూన్ నెలలో మూడు సమ్మెలు జరిగినట్లు తెలుస్తున్నది: వాటిలో 678 మంది కార్మికులు పాల్గొన్నారు ఇందువల్ల 2400 మంది కార్మికులు సమ్మె కాలంలో చేసే పని నష్టమైంది. అంతకు ముందు మే నెలలో జరిగినవి 4 సమ్మెలు. పాల్గొన్న కార్మికులు 845 మంది 8149 మంది చేసే పని నష్టమైంది.

రాష్ట్రంలోని 4 బట్టల మిల్లుల్లో హాజరుకాని కార్మికుల శాతం యీ నెల 13.4 గడచిన నెల 11.7.

సమీక్షా కాలంలో 154 ప్రమాదాలు సంభవించినవి. అందులో 14 మరీ ప్రమాదకరమైనవి. గడచిన నెలలో 252 ప్రమాదాలు.

1957 జూలైలో 10 కేసులలో రు. 20310 నష్ట పరిహారం చెల్లించబడింది.

ఈ నెలలో భారత క్రేడ్ యూనియన్ చట్టం క్రింద 8 సంఘాలు రిజిస్టరు అయినవి. వాటి మొత్తం సభ్యత్వం 1076.

ఈ నెలలో కార్మికశాఖ అధికారులకు 49 ఫిర్యాదులు వచ్చినవి. అంతకు ముందు 50 కేసులు పెండింగ్‌లో వున్నవి. వీటికిగాను 75 కేసుల పరిష్కారం జరిగింది. గడచిన నెలలో ఫిర్యాదుల సంఖ్య 99. నిలువ 54. పరిష్కారమైనవి 80.

ఖమ్మం బాద్ కార్మిక సంఘము కేంద్రంలో ఇంగ్లీషు, తెలుగు, హిందీ భాషలలో వయోజన విద్యా తరగతులు నిర్వహింపబడుతూనే వున్నవి. ఇంగ్లీషు తరగతులకు 8 మంది, తెలుగుకు 10 మంది, హిందీకి 12 మంది హాజరవుతున్నారు.

చేనేత పరిశ్రమకు సహాయం

అధికోత్పత్తికై ఋణరూపేణ కల్పించాలని అభ్యర్థన

న్యూఢిల్లీ, సెప్టెం 12

ఆంధ్రదేశ చేనేత సహకారసంఘ పక్షమున అధ్యక్షులు శ్రీ ఇనుమర్తి వీరభద్రరావు సభ్యులు శ్రీయుతులు దామర్ల రమాకాంతరావు, ప్రగడ కోటయ్య, కాశిన బసవరాజు, ఆకురాతి ఆంజనేయులు, వ్యాపారం మేనేజరు శ్రీ గంజి పున్నయ్యగార్లు భారత ప్రభుత్వ వాణిజ్య,పరిశ్రమలమంత్రులు శ్రీయుత మనుభాయిషా, నిత్యానంద కనుంగోగార్లను కలుసుకొని ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేనేత పరిశ్రమకు కేటాయించిన అదనపు 100 కోట్లగజాలబట్ట చేమగ్గాలపై తయారు కావడానికి చేనేత సహకార సంఘాలకు వలయు పెట్టుబడినీ ఋణముగా సమకూర్చవలసిందని కోరుచూ ఒక విజ్ఞప్తిని అందజేశారు.

తెలంగాణ సహకార సదస్సు స్టాండింగు కమిటీ సమావేశము

హైద్రాబాద్, సెప్టెం 12

తెలంగాణా సహకారసదస్సు స్టాండింగ్ కమిటీ సమావేశము యీ నెల 11వ తేదీ సాయంకాలం శ్రీమతి సుశీలాదేవి అధ్యక్షతన జరుపబడెను.

సహకార సదస్సు తీర్మానములపై చర్యతీసుకొన గలందులకు ఒకసబ్ కమిటీ యీ క్రింది సభ్యులతో ఏర్పాటు గావించబడెను.

శ్రీయుతులు కె. అచ్యుత రెడ్డి, కొండాలక్ష్మణ్, కోదాటినారాయణరావు, కె. వి. కేశవులు, మాధవరావు అన్వారి, అబ్దుల్ మన్నన్ ఖాన్, శ్రీమతి సుశీలాదేవి.

ఆకలి ప్రదర్శనలు

హైదరాబాదు, సెప్టెం 12

కృష్ణాజిల్లావనిగడ్డలోదివితాలూకా వ్యవసాయ కూలీ సంఘం వారిచే ఆకలి ప్రదర్శన ఒకటి ఏర్పాటు చేయనయినది. చౌకధాన్యపు దుకాణాల ఏర్పరచాలని ప్రదర్శకులు రెవెన్యూ అధికారులకోరుతూ మెమొరాండము సమర్పించారు.

కొనబడువారలు

గుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు

టెలిఫోన్ నెం. 4941
(కల్దూరు రేట్లు)

హైద్రాబాదు, సెప్టెంబరు 12
120 శేర్ల పల్లా ఒక్కంటికి.

దొడ్డుబియ్యం	51-0-0	55-0-0
యెర్రగొట్టబియ్యం	43-0-0	44-0-0
నెంబర్లు కొ॥	55-0-0	57-8-0
సాంబర్లు కొ॥	63-0-0	67-8-0
నూకలు	34-0-0	40-0-0
వరంగల్ సాం॥కొ॥	69-0-0	70-0-0
కందులు పెద్దవి	42-8-0	45-0-0
కందులు చిన్నవి		40-8-0
మినుములు		47-0-0
సెనగలు	42-0-0	43-4-0
పెసర్లుకొత్తవి		
బెల్లం	45-0-0	52-0-0
తెల్లజొన్నలు	38-0-0	48-0-0
మిరపకాయలు	100-0-0	145-0-0
పసుపు	38-0-0	40-0-0
వుల్లిగడ్డ కొ॥	26-0-0	29-0-0
వుల్లిగడ్డ పా॥	37-0-0	38-8-0
చింతపండు కొ॥	26-0-0	40-0-0
తెల్లనువ్వులు	100-0-0	120-0-0
లోధన్ శక్కర (సం॥13)		107-12-0
పెద్దకందిపప్పు		62-0-0
చిన్నకందిపప్పు	58-0-0	60-0-0
సెనగపప్పు	51-0-0	52-0-0
పెసరపప్పు	58-0-0	60-0-0
మినుపపప్పు	71-0-0	73-0-0
లంకపిండి	50-0-0	53-0-0
ఆదాములు		
12 శేర్ల మణుగు		
అల్లం	1-8-0	2-8-0
యెల్లిగడ్డ	6-0-0	7-8-0
పల్కునూనె		15-10-0
ఆలుగడ్డ		8-10-0
40 శేర్ల మణుగు		
నెయ్యి	120-0-0	145-0-0

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టిన సరుకులు పంపవచ్చును తెప్పించుకోవచ్చును.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్యదుకాణం
సిద్దంబర్ బజార్
హైద్రాబాద్, సెప్టె 9

బంగారం	107–0–0
ఆర్నోక్ చీప్‌లు	107–8–0
నవరను	71–0–0
వెండితు- 100 కి	180–0–0
వెండితు - 1 కి	1-13-8

అండమాను దీవులు కాఫీ పంటకు అనువుగా వున్నాయట

న్యూఢిల్లీ, సెప్టెం 12

అండమాను, నికోబారు దీవులు కాఫీ పంటకు యోగ్యంగా వున్నాయని ఆ దీవులలో యిటీవలే పరిశీలనలు పూర్తిచేసిన కాఫీ బోర్డు వ్రాసినుల జట్టు వెల్లడించింది.

ఆ దీవులలో 15 వందల ఎకరాల భూమి కాఫీ పంటకు అనువుగా వున్నాయనీ, అందులో మూడింట రెండువంతుల భూమిలో రోబుస్టా, మిగిలిన దానిలో అరబికా కాఫీ రకాలను పండించవచ్చునని వారు పేర్కొన్నారు.

ఆ దీవులలో పెద్ద ఎత్తున కాఫీ పంట వేయడానికి ముందు, ప్రయోగార్థం కొద్ది పంటవేయాలనీ, ఇందుకు గాను అయిదు సంవత్సరాలకు 2.3 లక్షల రూపాయలు ఖర్చు కాగలవనీ, వారు పేర్కొన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ

సైన్సు కళాశాల తెలుగు సారస్వత సమితి ఎన్నికలు ఈ నెల 6వ తేదీన జరిగినవి. అధ్యక్షుడుగా శ్రీ వి. భాస్కరరావు, కార్యదర్శిగా శ్రీ కోసూరినరసింహారావు, ఉపాధ్యక్షుడుగా శ్రీ కె జగ్గయ్య, సహాయ కార్యదర్శిగా శ్రీ జి. మోహనరావు ఎన్నికయినారు.

నెల్లూరులో బెంచికోర్టు

హైద్రాబాద్, సెప్టెంబర్ 12

శ్రీ పి. మన్నాధరావు నాయుడు మొదటి తరగతి మెజస్ట్రేటు అధికారాలతో నెల్లూరు బెంచికోర్టులో నియమితులైనారు.

రెండవ తరగతి మెజస్ట్రేటు అధికారాలతో శ్రీ మహమ్మద్ ఉస్మాన్ సాహెబ్ నియమితులైనారు, మొదటి తరగతి మేజస్ట్రేటు అధికారాలతో శ్రీ యుతులు జి. వి. శేషయ్య, శ్రీ సి. జి. గుప్త, శ్రీ పి వెంకటరమణయ్యనాయుడు, శ్రీ వి. రామయ్య నాయుడుగార్లు నియమితులైనారు.

ఈనియామకాలపరిమితి తి. 5–9–57 నుండి ఒక సంవత్సరం.

కందస్వామిబాగ్‌లోని గుడిసెలు

హైద్రాబాద్, సెప్టెం 12

సుల్తాన్‌బజార్ కందస్వామి బాగ్‌లో దాదాపు 150 గుడిసెలు కలవు. ఈ గుడిసెలలో వున్నవారికి ఏ విధమైనసౌకర్యములులేవు నల్లా మరియు మురికిదొడ్లు లేనే లేవు. ఇందువల్ల ముఖ్యంగా కందస్వామి బాగ్‌లోఉన్న స్త్రీలకు చాల కష్టమవుచున్నది. వర్షాకాలంలో బురదనీరు గుడిసెలలో ప్రవేశించును. ఇక్కడ మోరీలులేవు. మున్సిపాలిటీ ముఖ్యంగా ఈ ప్రాంత మున్సిపల్ కౌన్సిలర్ ఈ విషయమై ఎక్కువ శ్రద్ధను కనబరచి వీరికి సౌకర్యాల కలిగించాలని దాసి వెంకటేశం కోరుచున్నారు.

ప్రకటన

తి 13-9-57.

భువనగిరి తాలూకా వ్యవసాయ సహకార సంఘము లిమిటెడ్ (టూకా) యొక్క సమస్త వాటాదారులకు తెలియపరచడమేమనగా తి 29-9-57 ఆదివారము పగలు (1) గంటకు భారత్ టాకీసులో 1957 సం॥ మునకు సంబంధించిన మహాసభ జరుపబడుచున్నది. కావున తామెల్లరు పాల్గొనగలరని ఆశించుచున్నాము.

చర్చనీయాంశములు

1. 1957 సం॥ వ్యవహారముల నివేదిక.
2. (6) గురు కార్యవర్గ సభ్యుల ఎన్నిక.
3. సహాయ కార్యదర్శిగారి ఎన్నిక.
4. సిటింగ్ ఫీజు మరియు కార్యదర్శుల గౌరవవేతనము నిర్ణయించుట.
5. 1958 సం॥ బడ్జెటు మంజూరుచేయుట.
6. అధ్యక్షుల వారి అనుమతిపై యితర అంశములు.

హెచ్చరిక:- ప్రతిసంఘ ప్రతినిధి మహాసభయందు పాల్గొనుటకు ముందు సంఘము యొక్క అనుమతిపత్రము సమర్పించవలయును లేనిచో పాల్గొనుటకు వీలుండదు. మరియు వ్యక్తిగతసభ్యులు దయచేసి తమవెంట షేరు సర్టిఫికటు తీసుకొనిరాగలరు.

ఇట్లు
కార్యవర్గము వారిపక్షమున,
యస్. చన్నయ్య
కార్యదర్శి.

నేటి రాత్రి నేటి రాత్రి

అద్భుతమైన 6 వ సంయుక్త వారము

అక్క చెల్లెళ్ల ఆత్మగాథ అందరిని ఆకర్షించు చున్నది. సంగీత, నృత్తములకు చక్కని అవకాశము కల్పించు అసమాన చిత్రము.

సరసూ వారు సమర్పించు

భలే అమ్మాయిలు



తారాగణం: ఎన్. టి. రామారావు, సావిత్రి, గిరిజ, రేలంగి, జగ్గయ్య, గుమ్మడి,

రాజేశ్వర్ సాగర్ కమల్

సికింద్రాబాదు హైదరాబాదు హైదరాబాదు
నేడు 3 ఆటలు: 2-30, 6-0, 9-30 గం॥
మరియు లక్ష్మి - వరంగల్. రమేష్ - నిజామాబాదు.
(Cima) రాజశ్రీ రిలీజ్.

మంచి రోడ్లు, గతుకుల రోడ్లు మరియు రోడ్డు లేని చోట్ల... ప్రతి చోటా

సూపర్ ఇండియా 'ఆల్ పర్పస్' టయర్

సర్వోత్తమమైనది

కొత్త పద్ధతిని తయారైన యీ టయరు ఏ రోడ్ల మీదైనా ఉపయుక్తమైనది. గతుకుల రోడ్డుమీద దాని బరువైన అంచులు ఎక్కువ అనికనిచ్చి మిక్కిలి సాఫీగా పోవుటకు వీలగును. గట్టి రోడ్డుమీద నడచేటప్పుడు 'ట్రెడ్' బలమైన నడుమ పట్టీతో ఎక్కువ మన్నిక, సాఫైన పరుగు సాధ్యమగును.



ఈ టయర్లకు ఇప్పుడు రేయాన్ లైనింగ్ ఉండుటచే నడచేటప్పుడు అవి ఎక్కువ వేడెక్కవు... ఎక్కువ మైలేజీ నస్తుంది.

20-9-57 శుక్రవారమునుండి బ్రహ్మాండమైన విడుదల.

ఉత్తమ నటులు గల మేటి చిత్రము.

అనుపమ వారి

* ఎమ్. ఎల్. ఏ *

(తెలుగు)

తా॥ సావిత్రి, సూర్యకళ, గిరిజ, జగ్గయ్య గుమ్మడి, రమణారెడ్డి, రమణమూర్తి, ఖుర్షీద్,
సంగీతం: పెండ్యాల. దర్శకత్వం: తిలక్.

సాగర్ & ప్యారమౌంట్
హైద్రాబాదు. సికింద్రాబాదు.
మరియు మార్కండేయ వరంగల్.

Trupti విజయ విడుదల.

భూ సంస్కరణలు అత్యవసరం

వాటిని కుంటిసాకులతో అడ్డుకోవలదని ఒక విజ్ఞప్తి

నర్సాపురం, సెప్టెంబరు 12

నర్సాపురం తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మన్నె వెంకట నారాయణ ఇలా విజ్ఞప్తి చేస్తున్నారు:

"రేపు ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ సమావేశంలో భూ పరిమితి శాసనం చర్చకు వచ్చేందుకు సిద్ధంగా వున్నది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, కాంగ్రెస్ శాసనసభా పార్టీ సభ్యులంతా సంస్కరణల స్థూలరూపాన్ని చర్చించారు. ఆంధ్ర ప్రదేశ్‌లోని భూస్వాములు ఖంగారుపడి తమ సర్వశక్తులూ ఒడ్డి కాంగ్రెస్ వర్గాలలో తమ పలుకుబడి వినియోగించి భూసంస్కరణలు రాకుండా అడ్డుపడాలని ప్రయత్నించుచున్నట్లు తెలుస్తోంది.

ఒక డాక్టరు సంపాదనకు హద్దులేదనీ, ప్లీడరు ఆర్జనకు పరిమితి లేదనీ, వ్యాపారస్తునికి, ధనంగలవారికి హద్దులు నిర్ణయించలేదనీ, ఒక్క భూమిగలవారే ఈ పాపంచేశారా? వారిపైన సంస్కరణలు తేవడం ధర్మంకాదనీ వాదించుచున్నారు. కొంచెం లోకానికి జడిసినవారు, లోపల భూ సంస్కరణలు వ్యతిరేకించేవారు, పెడితేడబ్బు వ్యాపారంపైనా, భూమిపైనా ఒకేసారి పరిమితి శాసనాన్ని పెట్టాలి లేకుంటే మానెయ్యాలని వాదిస్తున్నారు.

నడిచే మనిషి ముందొక అడుగు వేసి రెండవ అడుగు కలుపుతాడు గాని, రెండు అడుగులు ఒకేసారి వేసి నడవమనడం వెల్లకిలా పడడానికేనని, ఆపైన తాము ఆనందిస్తామని చెప్పడం వంటిది.

పారిశ్రామికులపైన, ధనవంతులపైన అనేక రూపాల్లో పన్నులున్నాయి. దేశం పారిశ్రామికంగా ప్రైవేటురంగంలో అభివృద్ధిని కొనసాగించుకోవలసిన అవసరంవుంది, వ్యవసాయం పరిశ్రమలు రెండు ఒకే పద్ధతిలో సమంగా అభివృద్ధి చెందలేదన్నది అందరికీ తెలుసు. ఇప్పుడిప్పుడే పరిశ్రమాభివృద్ధికి మనదేశం ద్వితీయ ప్రణాళికద్వారా కృషి చేస్తున్నది. అందుచేత భారతదేశంలో ఇంకా పరిశ్రమలలోని గుత్తాధికారాన్ని సమాజపరం చేసుకునే తరుణం రాలేదు. అవలు పరిశ్రమాభివృద్ధి వుంటేకదా? అందుచేత పరిశ్రమలు, డబ్బు పైనవేడు ఒక్క ప్రభుత్వ అజమాయిషీ కంట్రోలు తప్ప పరిమితి నిర్ణయ విధానం. జాతీయం చేసుకునేస్థితి ప్రస్తుతానికి లేదు. ఇది జరిగే [illegible]గు వస్తుంది.

[illegible]శం ముఖ్యంగా వ్యవసా[illegible] నూటికి 80 మంది వ్యవసాయంపైనవే. నేటికీ ఆధార పడుతున్నారు. అట్టిచోట 100 కి 80 మంది సంబంధించిన సామాజిక సంబంధాలను సంస్కరించ బూనడం న్యాయమా, కేవలం నూటికి 1,2 గల పారిశ్రామికాధిపతులపైన, ధనవంతులపైన సంస్కరణలు తేవడం ముందు అవసరమో ఆలోచిస్తే సామాన్య బుద్ధికి కూడా భూసంస్కరణలు తక్షణ అవసరమన్న సంగతి తెలుస్తుంది.

సెంటు భూమిలేక, పూట తిండిలేక బాధపడేవాడూ, ఆ ప్రక్కనే అక్కడి భూమంతా తానే స్వంతం చేసుకొని అనుభవించేవాడూ, ఒకరి సరసనొకరు వుండటం వర్గ శత్రుత్వం సృష్టించుకొని గ్రామాలలో అంతర్యుద్ధాల వేదిక తయారు చేయడమే కాగలదు. అంగేగాక తాము చేయలేని భూమి తమకుచెంది వుండటం వల్ల వుత్పత్తి కుంటుబడుతుంది. సమాజంలో వెచ్చుతగ్గులు తగ్గించి వుత్పత్తిని పెంచి సమాజ న్యాయాన్ని స్థాపించడానికే ద్వితీయ పంచవర్ష ప్రణాళిక వుద్దేశించబడినది. కాలాన్ని గమనించి, కడుపు కాలే రైతు స్థితిని ఆలోచించి, భూ స్వాములు ఆంధ్ర ప్రభుత్వం తెచ్చే భూ పరిమితి శాసనాన్ని సమర్థించాలని విజ్ఞప్తి చేస్తున్నాను."

నాల్గవ తరగతి ఉద్యోగుల సభ

హనుమకొండ, సెప్టెం 12

డా॥ సి-వి ఆదముగారి అధ్యక్షతన క్రింద హనుమకొండలో గాంధీపార్కు వద్ద నాల్గవ తరగతి ప్రభుత్వ ఉద్యోగుల బహిరంగసభ జరిగినది. అందు రెండు తరగతి ఉద్యోగుల సమస్యలు చర్చింపబడినవి.

ఈ సమావేశములో శ్రీ మహిరాజ్ సూఫి (చీఫ్ వైస్ ప్రెసిడెంట్) శ్రీ శహబుద్దీన్ (సెక్రటరీ) శ్రీ కొమ్రెడ్డి (మున్సిపల్ కౌన్సిలర్) గార్లు పాల్గొన్నారు.

విద్యాశాఖ సహకార సంఘము

మహబూబు నగరము, సెప్టెం 12

విద్యాశాఖ సహకార సంఘ ఎన్నికలు 15-9-57 న జరుగనున్నవి ఈ సంఘపు కార్యదర్శి పదవికి ప్రాథమిక ఉపాధ్యాయ వర్గమునుండి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రాథమిక ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ కె. అనంతరాంగారి పేరు ప్రతిపాదించబడినది.

గాంధీజయంతి నాటికి ఎన్.ఇ.ఎస్. బ్లాకు

ఇబ్రాహింపట్టణం కేంద్రానికి మంజూరు కాగలదని హామీ

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షులు మీర్ అహ్మదఖాన్ యీరోజు 9వ తేదీ మధ్యాహ్నం ఇబ్రాహింపట్టణం తాలూకా కేంద్రానికి విచ్చేశారు. వారివెంట డి.సి.సి. అధ్యక్షులు శ్రీ యం. భోజిరెడ్డి, శ్రీ డా॥ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య (ఎం.ఎల్.ఏ), కూడా కలరు. ప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షులు తాలూకా కాంగ్రెసు కార్యాలయమును పరిశీలించిరి.

మీర్ అహమదఖాన్ తాలూకా కాంగ్రెసు కార్యకర్తల సమావేశములో ప్రసంగిస్తూ "ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లోని కాంగ్రెసు కమిటీలను సక్రమంగా నిర్వహింపజేయుటకు తగు సలహా సూచనలిచ్చుటకై కృషిచేయుటకు అన్ని ప్రాంతాలలో పర్యటనకు రాష్ట్రనాయకులుపూనుకొంటున్నారు. మనస్వాతంత్ర్యాన్ని సుస్థిరంగా నిలుపుకొనుటకు కాంగ్రెసు సంస్థను పటిష్ఠం చేయవలసివుంది. అంతేకాదు చేయగలముకూడా. ఇతర ప్రాంతాలకంటె ఇచ్చటి తాలూకా కాంగ్రెసు వ్యవహారములు సక్రమంగా నిర్వహింపబడుచున్నందుకు సంతోషంగా ఉంది" అన్నారు.

శ్రీ డా॥ ఎం.ఎస్. లక్ష్మీనరసయ్య ప్రసంగిస్తూ శ్రీ మీర్ అహమదఖాన్‌గారు తాలూకా కాంగ్రెసు కార్యకర్తలకు సందేశమిచ్చుటకు విచ్చేయటం చాల ముదావహమనీ ఈ తాలూకాలో కాంగ్రెసు కార్యకర్తలు మంచి కృషి చేయుచున్నారని, ఇకపైన ఇంకా గట్టిప్రయత్నం చేయగలరని ఆశిస్తున్నానని తెలిపిరి.

శ్రీ వి గోవిందరావు తాలూకా పరిస్థితులు బాగుపడి దేశాభివృద్ధిని ప్రజలు అర్థంచేసుకొని బాగుపడుటకు ఎన్.ఇ.ఎస్. బ్లాకు కావలెనని నాయకులు ఈ తాలూకాలో బ్లాకు లభించుటకు తగు శ్రద్ధగైకొనవలెనని కోరిరి.

శ్రీ యం. భోజిరెడ్డి ఈసారి 2 అక్టోబర్ నాటికి తప్పక ఇబ్రాహింపట్టణం తాలూకాకు ఎన్-ఇ-ఎస్-బ్లాకు రానున్నదని తెలిపిరి.

శ్రీ బి. రాంరావు ప్రసంగిస్తూ జిల్లా మొత్తంలో పెద్ద తాలూకా కేంద్రమైన ఇబ్రాహింపట్టణంలో 3 సంవత్సరాలనుండి ప్రజల సహకారం ప్రభుత్వ సహాయాలతో హైస్కూలు నిర్వహింపబడుతున్నదనీ ఇంకా ఎక్కువ గ్రాంటు కనీసం ఖర్చులలో నాల్గవభాగమైనా ప్రభుత్వం భరించుటకు లేదా పూర్తిగా ప్రభుత్వం స్వాధీనం చేసుకొనుటకు తగు ప్రయత్నం చేయవలసియున్నదనీ తాలూకా ప్రజలు హైస్కూలు బిల్డింగు నిర్మాణమునకు తగు ఆర్థిక సహాయం చేయవలెననీ కోరారు.

శ్రీ బి. శ్రీనివాసరావు భూదాన సమితిద్వారా సేకరింపబడిన భూముల పంపకం ఈ నెల 11 వ తేదీనుండి 22 వ తేదీవరకు ఏర్పాటు చేయబడినదనీ ఆయా హల్కాలలోని కార్యకర్తలు భూపంపక సందర్భంలో ఆచరించవలసిన విధులు సూచించిరి.

ఆ. రామచంద్రాచారి (తాలూకా కాంగ్రెసు కమిటీ ఉపాధ్యక్షులు) కృతజ్ఞతలతో సమావేశం ముగింపబడెను.

మానుకోటకు శ్రీ కొండా వెంకట రంగారెడ్డిగారి రాక

మానుకోట, సెప్టెం 12

హోం మంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డిగారు చిన్న చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం గురించి ప్రజలలో ప్రచారం చేయుటకు విచ్చేసిన సందర్భములో పురపాలక సంఘంవారు ఏర్పరచిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఈ ఉద్యమంద్వారా ధనం లాక్కోవాలని కాని లేక ధనం కూడబెట్టాలని కాని ప్రభుత్వం ఉద్దేశించుటలేదని ధనము కూడబెట్టుటే ప్రభుత్వ ఉద్దేశ్యమైతే దానికి అనేక మార్గాలుకలవని అన్నారు.

ఆంధ్ర ప్రాంతములోకెల్ల శ్రీమంతమైన ప్రాంతం గుంటూరుజిల్లాలోనేకరణ మొత్తం 1 కోటి 4 లక్షలు నిర్ణయించారనియు తెలంగాణ ప్రాంతమునకెల్ల శ్రీమంతమైన ప్రాంతమైన వరంగల్ జిల్లాకు ఒక కోటి తగ్గించి 4 లక్షలు మాత్రమే నిర్ణయించారని అన్నారు. మంత్రిగారికి డాక్ బంగాలో అధికారులు, అనధికారులుస్వాగతమిచ్చారు.

సర్వోదయ నాయకుడు ఆచార్య వినోబాజీ ధర్మాధికారి జడ్చెర్లలో 11వ తేదీనుండి నిర్వహింపబడుతున్న గ్రామ రాజ్య శిక్షణ శిబిరానికి హాజరయ్యే నిమిత్తం నిన్న ఉదయం నగరానికి వచ్చారు-

---

"ఎడిటోరియల్ పేజి సమస్యలు" అను విషయమై విశ్వవిద్యాలయ జర్నలిజం శాఖ ఏర్పాటుచేయదలిచిన గోష్ఠి అక్టోబరుకు వాయిదా పడింది.

పాలి టెక్నిక్ విద్యార్థి కౌన్సిల్ ప్రారంభోత్సవం

(స్వ. వి)

వరంగల్లు, సెప్టెంబర్ 12

వరంగల్లు పాలి టెక్నిక్ కాలేజి విద్యార్థుల కౌన్సిల్‌కు శ్రీ కె. రామారావు 10 వ తేదీన ప్రారంభోత్సవం జరిపారు. సమావేశానికి శ్రీ ఎ. ఎల్. నారాయణ (ప్రిన్సిపాల్, విద్యార్థి కౌన్సిలు అధ్యక్షుడు) అధ్యక్షత వహించారు.

విద్యార్థి కౌన్సిలును ప్రారంభిస్తూ శ్రీ రామారావు సాంకేతిక విద్యకు దేశంలో చాలా ప్రాముఖ్యంగలదనీ, దానిని శ్రద్ధాళుత్వంతో అభ్యసించడ, ముఖ్యమనీ అన్నారు. శ్రీ ఎ. ఎల్ నారాయణ సాంకేతిక విద్యా రంగంలో చేసిన సేవ నాయన ప్రస్తుతించారు. వరంగల్లులో నిర్మించబడనున్న పాలి టెక్నిక్ భవనము పిరి అధ్వర్యంలో తొందరగా పూర్తి కాగలదనే అభిప్రాయాన్ని ఆయన వెలిబుచ్చారు. తర్వాత శ్రీ డి. సీతారామ చంద్రరావు (ఉపాధ్యక్షులు) శ్రీ రామారావు వృత్తిపరిలా సందర్భంగా వారికి విడ్కోలునిస్తూ సన్మాన పత్రం సమర్పించారు.

కార్యదర్శి శ్రీ కె. కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెల్పినారు. శ్రీ యం. భవానీ ప్రసాద్, (విద్యార్థి) తాను రచించిన వివేకానంద వర్ణ చిత్రమును శ్రీ రామారావుకు కానుకగా సమర్పించారు- టీ పార్టీతో సమావేశం ముగించబడింది-

ఓవర్ బ్రిడ్జి ఆవశ్యకత

వరంగల్లు పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ చెలుకు కాంతయ్యగారు ఈ మధ్య కేంద్ర ప్రభుత్వానికి మరియు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి ఒక మెమొరాండం సమర్పిస్తూ వరంగల్లు క్రాస్ లెవలు గేటువద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మించటమునకు తొందరగా పూనుకోవలయునని కోరినారు-

జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

వరంగల్లు జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశము ఈ నెల 15 వ తేదీన హన్మకొండలోగల జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ టి- హయగ్రీవాచార్య ప్రకటించారు- ఈ సమావేశములో క్రొత్త కాంగ్రెస్ నిబంధనావళి ననుసరించి, "మండల కాంగ్రెస్ సంఘాలు స్థాపించటం" విషయంలో కూలంకషంగాచర్చజరుగగలదని తెలుస్తున్నది-

ఎన్నికల అనంతరం ఇదే జిల్లా కాంగ్రెస్ ప్రథమం సమావేశం కాగలదుకూడా-

మొన్నటి ఎన్నికల అనంతరం వరంగల్లు జిల్లా లోకాంగ్రెస్ సంస్థ యొక్క ప్రచారం చాలా సన్నగిల్లి పోయినది- మునుపటి ఎన్నికలలో రెండు సీట్లు తప్ప మిగతా అన్నింటినీ కమ్యూనిస్టులు గెలుచుకొంటే మొన్నటి ఎన్నికల్లో రెండు సీట్లను మాత్రమే కమ్యూనిస్టులు గెలుచుకోడం దీనికి కారణం- తన బాధ్యతను కాంగ్రెస్ మరచిపోయింది-

కాబట్టి, ప్రస్తుత పరిస్థితిలో జిల్లా అభివృద్ధి-ప్రజాభివృద్ధి కావాలంటే జిల్లాలోగల పరోక్ష కాంగ్రెస్ గ్రూప్‌లు సమిష్ఠి ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం కలదు- కావున జిల్లా కాంగ్రెస్‌వారు ఈ సమావేశములో ఈ విషయాన్ని బాగా చర్చించుట అవసరమని ప్రజలు కార్యకర్తలు భావించుచున్నారు-

మలయా ప్రజలతోకలసి మెలసి ఉండండి

మలయాలోని భారతీయులకు శ్రీ పాటిల్ సలహా

సింగపూర్, సెప్టెంబరు 12

ప్రత్యేక సౌకర్యాలు కావాలి అన్నమాట మర్చిపోయి, మలయా ప్రజలతో ఏవిధమయిన భేదంలేకుండా కలసి మెలసి ఉండుడని, నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి, శ్రీ ఎస్.కె. పాటిల్ మలయాలోని భారతీయులకు యీమధ్య సలహాఇచ్చారు.

జోహార్‌లో, మలయా భారతీయ కాంగ్రెస్ ఇచ్చిన విందులో శ్రీ పాటిల్ పై విధంగామాట్లాడారు. శ్రీ పాటిల్ మలయా కామన్వెల్తు లోనేఉండాలని చేసుకున్న నిర్ణయాన్ని ప్రశంసించారు.

తరువాత, శ్రీ పాటిల్, సర్ అలీ ఖాన్, మలయాలోని భారతహైకమిషనర్ శ్రీ వి.ఎం.ఎం. నాయర్ ఇచ్చిన విందుకు హాజరయ్యారు.

మలయా స్వాతంత్ర్యదినోత్సవాలకు హాజరైన భారతప్రతినిధి వర్గం నాయకుడు, శ్రీ ఎస్.కె. పాటిల్ మలయా ప్రభువుయాంగ్‌డిపెర్టు అస్ అగాంగ్‌ను ఇస్తానాలో కలుసుకున్నారు. శ్రీ పాటిల్ ఆయనకు భారతప్రభుత్వం తరపున ఒక కానుకను బహూకరించారు.

అంతకుముందురోజున శ్రీ పాటిల్ మలయా ప్రధాని, టెంగ్కు అబ్దుల్ రహమాన్‌ను కలుసుకున్నారు. భారత ప్రధానిపంపిన వ్యక్తిగత అభినందనల సందేశాన్ని ఆయనకు అందచేశారు.

రాయలంపాడు పంచాయతీకమిటీ

గద్వాల, సెప్టెం 12

రాయలంపాడు పంచాయతీకిగాను 1. శ్రీయుత శివారెడ్డి, 2. పెద్ద వెంకటరెడ్డి, 3, దర్వేషలి, 4. పెద్ద చిన్నప్ప, 5. హరిజన్ దొరన్న, 6. హరిజన్ దరెన్న యేకగ్రీవంగా ఎన్నికైనారు. ఇంకా ఏ పోటీలు లేకనే నందిన్నె, ఇర్కిచేడు, పాలవాయి, నీలిపల్లె, పాలెం మున్నగు గ్రామపంచాయతీ కమిటీలు కూడా ఎన్నికయినవి.

దేవాలయాల శిల్ప సంపద పరిశీలన

న్యూఢిల్లీ, సెప్టెం 12

భారత దేశంలోని ప్రాచీన దేవాలయాల శిల్ప సంపద గురించి చేస్తున్న పరిశీలనా కార్యక్రమంలో సక్రమయిన అభివృద్ధి కనబడుతోంది. భారత పురాతత్వపు పురావస్తు శాస్త్ర శాఖ 1955 సంవత్సరాంతంలో, దేవాలయ పరిశీలనా ప్రాజెక్టును ప్రారంభించారు- ఈ సందర్భంలో సెప్టెంబరు 1955లో, దక్షిణ భారత దేశం నుంచి ఒకర్ని, ఉత్తరదేశం నుంచి మరొకర్ని మొత్తం ఇద్దరు ఉద్యోగులను నియమించారు.

ఈకార్యక్రమంక్రింద, ఖజురాహో దేవాలయాలూ, తొమ్మిది, పన్నెండవ శతాబ్దాల మధ్య కాలానికి చెందిన మధ్యప్రదేశ్ దేవాలయాలు, వారమార, భోజ్ పూర్, ఉదయపూర్, గ్వాలియర్‌లోని ఆలయాలు, మధ్య భారత దేశంలో ఉన్న గుప్త దేవాలయాలు, దక్షిణ భారత దేశంలో నెల్లూరు, గుంటూరు, కృష్ణ, తిరుచునాపల్లి జిల్లాలోని పల్లవ దేవాలయాలు మొదలయిన వాటిని పరిశీలించి, వాటిని గురించి ఫోటోగట్టా, ఛాయాచిత్రాలుసమకూర్చుకున్నారు.

1956-57లో విస్తారంగా జరిగిన త్రవ్వకాల వల్ల ప్రాచీన భారత దేశపు సాంస్కృతిక సంపదను గురించి అనేక కొత్త విషయాలు తెలిశాయి. ఈ విషయాలు చరిత్ర కారులకు, పురాతన వస్తు శాస్త్రజ్ఞులకు ఎంతయినా ఉపయోగించ గలవని భావిస్తున్నారు.

విద్యాశాస్త్ర పరిశోధనా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అధ్యక్షతను న్యూఢిల్లీలో సెప్టెంబరు 14న జరుగనున్న పురాతన వస్తుశాస్త్ర శాఖ కేంద్ర సలహా సంఘ వార్షిక సమావేశంలో, డైరెక్టర్ జనరలు, 1956-57లో, పురావస్తుశాఖ జరిపిన త్రవ్వకాల గురించిన నివేదికను సమర్పిస్తారు.

మద్రాసు హైకోర్టు

కొత్త న్యాయమూర్తులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

శ్రీ వేలునాడార్ సుబ్రహ్మణ్యనాడార్, బి.ఎ.బి.ఎల్.రిటైర్డు డిస్ట్రిక్ట్ అండ్ సెషన్సు జడ్జీను, శ్రీ సుబ్రహ్మణ్యం గణపతయ్య పిళ్లై, బి.ఎ.బి.ఎల్. డిస్ట్రిక్టు అండ్ సెషన్సుజడ్జీనుమద్రాస్ హైకోర్టులో రెండేళ్ళపాటు అదనపు న్యాయమూర్తులుగా పనిచేయడానికి రాష్ట్రపతి నియమించారని కేంద్ర యాంగ మంత్రిత్వశాఖవారు అధికారిక్యా ప్రకటించారు.

కాశ్మీర్‌లోని వరదబాధితులకు

సహాయం నిమిత్తం ఆంధ్రప్రదేశ్ రెడ్ క్రాస్ సొసైటీవారు వెయ్యి వస్త్రాలు, వెయ్యి రూపాయలు పంపించారు.

అక్రమంగా తుపాకుల తయ్యారీ

పోలీసులచే ఒకముస్లిం సోదరుల ఇంటిపైదాడి

హైద్రాబాద్, సెప్టెం 12

కోకతట్ట ప్రాంతంలోని వసించే హమీదలీ మహ్మదలీ అనే ఇరువురు సోదరులు తుపాకులు మందుగుండు సామగ్రి వ్యాపారాన్ని అక్రమంగా చేస్తున్నారన్న సమాచారం పోలీసులకు అందగానే వారు లాడ్‌బజారులోగల ఈతని దుకాణంపై దాడిచేసి అధిక మొత్తంలో తోటాలను తుపాకి మందును స్వాధీనంచేసుకొన్నారు. విరు తమఇంట తుపాకులను తయారుచేసి అమ్ముతున్నారట. పోలీసులకు 324 తోటాలు 29 సేర్లతుపాకిమందు 12 వేల పర్కుషన్ క్యాప్‌లు 3 తుపాకి బ్యారల్‌లు 26 సేర్ల ఛర్రాలు,పాట్‌లు 15 సేర్లకెమికల్స్ దొరికినవి.

అక్టోబరు 18న సినీనటుడు నాగేశ్వరరావుకు హైద్రాబాదులో సన్మానం

హైద్రాబాద్, సెప్టెం 12

ఆంధ్ర సినీనటుడు నాగేశ్వరరావుకు సన్మానం చేయతలపెట్టిన సందర్భంగా నగర సన్మానసంఘ సమావేశమొకటి మేయర్ శ్రీ బి. కిషన్‌లాల్ అధ్యక్షతన 10వ తేదీన వై-ఎం-సి-ఏలో జరుపబడింది.

సమావేశ లక్ష్యాన్ని శ్రీ ఎం-ఎస్ రామాచారి తెలియబరిచారు. అక్టోబరు 18న శ్రీ నాగేశ్వరరావుకు సన్మానం జరుపాలని నిశ్చయించబడింది.

సన్మానసంఘ కార్యాలయం వై-ఎం-సి-ఏ లోనే ఏర్పాటవుతున్నది.

(ఎ. ఎస్. ఎస్)

నిజాంకాలేజి లేబరేటరీ భవనంకూలిన ప్రమాదం

హైద్రాబాద్, సెప్టెం 12

నిజాంకళాశాలలోని లేబరేటరీ భవనం గతరాత్రి తీవ్ర వర్షాలమూలంగా కూలిపోయింది. లేబరేటరీలో వస్తుజాలమంతా మరోచోటికి మార్చారు. నష్టమెంతఉంటుందో ఇంకా తేల్చబడలేదు.

హయిద్రాబాదు సాయంకళాశాల తెలుగు సారస్వత సమితి

ప్రారంభోత్సవం 13 వ తేదీ సాయంత్రం 6-30 గంటలకు నిజాం కాలేజీ సాలార్జంగ్ హాల్లో రాష్ట్రాధికారి శ్రీ వి. గోపాలరెడ్డిచే జరుపబడుతుంది. ప్లానింగ్ శాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ పర్సా వేంకటేశ్వరరావు, శ్రీ సి. నారాయణరెడ్డి ఉపన్యసిస్తారు.

వినోబాజీ జయంతి

జడ్చెర్లలో శ్రీ కళా వెంకట్రావుగారి ఉద్బోధ

జడ్చెర్ల, సెప్టెం 12

భూదానోద్యమ పితామహ ఆచార్య వినోబాభావే 62వ జన్మదినోత్సవం గత రాత్రి జడ్చెర్లలో రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావు అధ్యక్షతన జరిగింది.

మహాత్ముడు వినోబా భావే లోని ఆత్మశక్తిని గమనించినందునే స్వాతంత్ర్య పోరాటమందు సాగించిన వ్యష్టి సత్యాగ్రహంలో ప్రథమ సత్యాగ్రహిగా ఎన్నుకున్నారని శ్రీ కళా వెంకట్రావు తన ప్రసంగంలో అన్నారు. శాంతియుత పద్ధతిని క్లిష్టమయిన భూ సమస్యకు పరిష్కార మార్గం ఆచార్య వినోబా వెతుకుతున్నారంటూ ఆయన యీ పరిస్థితులలో ప్రతిపౌరుడు వినోబా సందేశాన్ని మనస్సులో ఉంచుకొని అనువర్తించాలని కోరారు.

భూదాన సమితి కన్వీనర్ శ్రీ ఉమ్మెత్తల కేశవరావు భూదాన్ యజ్ఞ చరిత్రను తెలిపారు.

శ్రీ సురభి శేషశర్మ తదితరులు కూడా ప్రసంగించారు.

(ఎ. ఎస్- ఎస్)

ఉస్మానియావిశ్వవిద్యాలయ

మజ్దూరుసంఘ కార్యవర్గం రఘునాథ బాగ్‌లో శ్రీ సారంగపాణి అధ్యక్షతన సమావేశమై తోటమాలీలు,చప్రాసీలు మున్నగు యూనివర్సిటీ ఉద్యోగులు 17 వ తేదీ ఉదయం 6 గంటల నుండి నిరవధిక సమ్మెకు పూనుకోవాలని తీర్మానించిది. ఈ సమ్మెలో 2 వేల మంది పాల్గొంటారు.

తాలూకా గ్రామాధికారుల సంఘ స్థాపన

విశాఖపట్నం, సెప్టెం 12

5-9-1957 రోజున విశాఖపట్నం తాలూకా గ్రామాధికారుల అడ్హాక్ కమిటీ అధ్వర్యాన దాదాపు (25) గ్రామాధికారులు బలోతేదారులుసమావేశము అయినారు. శ్రీ వి. భుజంగరావు జిల్లా అధ్యక్షులవారి సమక్షంలో తాలూకా సంఘము స్థాపించబడి శ్రీ జి. కిషన్ రావుగారు తాలూకా అధ్యక్షులుగాను శ్రీ అంతయ్యగారు కార్యదర్శిగాను, శ్రీ చెన్నప్పగారు కోశాధ్యక్షులుగాను నామినేటు చేయబడినారు.

హెచ్. రాంకృష్ణారావు అడ్వొకేటు కేంద్ర అధ్యక్షులవారు, శ్రీ లక్ష్మణ్ రావు వకీలుగారు, శ్రీ లక్ష్మీకాంతరావు పర్గీ తాలూకా అధ్యక్షులవారు, శ్రీ ఆర్. శ్రీనివాసరావుగారు సంఘ న్యాయసలహాదారులుగా ప్రసంగించారు.

ఆర్డినెన్సు షెడ్యూలు

[illegible] నుండి వస్త్రాన్ని మినహాయించవలసిందిగా హైద్రాబాద్ వస్త్ర వ్యాపారుల సంస్థవారు హైద్రాబాద్ మేయర్‌కు ఒక మెమోరాండం సమర్పించారు-

---

వివేకవర్ధని కాలేజి విద్యార్థి యూనియన్‌కు యిద్దరువారు ఎన్నికై రి:

ఎ. సుబ్బారావు(అధ్యక్షుడు), కె. కె. రవీంద్రబాబు (ఉపాధ్యక్షుడు) బి. శ్రీనివాసరావు (ప్రధాన కార్యదర్శి), కె. నాగేశ్వర్ రావు (సంయుక్త కార్యదర్శి), పి. సూర్యనారాయణ (కోశాధిపతి)-

ప్రకటన

డిస్ట్రిక్ట్ జడ్జి కోర్టు ఖమ్మం

శ్రీ హమీద్ బిన్ షబీర్ బి. ఎ. ఎల్. ఎల్. బి.

డిస్ట్రిక్ట్ జడ్జి.

సివిల్ అప్పీల్ నెం. 18/4 Of 1957.

సయ్యద్ గౌసుద్దీన్ అలి: వైస్ తోటకోటయ్య తదితరులు.

తోటకోటయ్య, వర్ధ్ నాగయ్య, ధన్‌గర్ వయస్సు 44 సం॥ వృత్తి బండి నడుపుట, నిజామ్‌పేట, ఖమ్మం ప్రస్తుత నివాసము కొల్లూపురం ఇల్లందు తాలూకా.

ఇందుమూలముగా నీకు తెలియజేయునదేమనగా సబ్‌జడ్జి ఖమ్మం కోర్టులో సూట్ నెం. 20/1 Of 56 అప్పీలును ఈ కోర్టులో అప్పీలు చేయియున్నాడు. కావున అట్టి అప్పీలు 1957 సెప్టెంబరు 27 తేదీన విచారణ జరుపబడును.

కాబట్టి ఈ ప్రకటనను పై నుదాహరించిన తేది ఉ॥ 11-0 గం॥ లకు వ్యక్తిగతంగా లేక వకీలుద్వారా కాని హాజరయి అప్పీలు తెలుపుకోవలెను. నితరపునుండి నీవు కాని, వకీలు గాని, హాజరుకానియెడల న్యాయచట్టముప్రకారము నీవు లేక [illegible] జరుపబడును.

ఈ పత్రము నాచే కోర్టుముద్ర కలిగియుండి 1957 [illegible] తేదీన జారీచేయనైనది.

బై ఆర్డర్

డిస్ట్రిక్ట్ & సెషన్స్‌కోర్టు, ఖమ్మం.

అద్భుతమైన 6వ సంయుక్త వారము

నేడు 3 ఆటలు :- సా॥ 2-30. 6-0 మరియు 9-30.

రహత్ మహల్ హైద్రాబాద్. | ప్యారడైజ్ సికింద్రాబాద్. పూర్ణా రిలీజ్. | చౌదరి వరంగల్.

(Cima)

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at the Golkonda Press Hyderabad